ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## సిద్ధరామయ్య రాజీనామా ఆమోదం



- డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి బాధ్యతల అవకాశం
- కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయంతో కీలక పరిణామం

➢ 2వ పేజీలో..

SATURDAY 30TH MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE :73 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 30 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 73 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



# సౌర గ్రామాల దిశగా తెలంగాణ ముందడుగు


- బోనకల్‌లో మోడల్ సోలార్ విలేజ్ ప్రారంభం
- ప్రతి ఇంటికి రెండు కిలోవాట్ల సౌర విద్యుత్ వ్యవస్థ
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం,మే 29 (అక్షరం న్యూస్) తెలంగాణలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని విస్తృత స్థాయిలో పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా వేదికగా నిలిచింది. మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విస్తృతంగా పర్యటించి చిన్నబీరవల్లి గ్రామంలో మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసిన

➢ మిగతా 2వ పేజీలో..

## ప్లాస్టిక్ నోట్లకు ఆర్‌బీఐ సిద్ధం

- త్వరలో ప్రయోగాత్మకంగా విడుదలకు ప్రణాళిక
- ముద్రణ ఖర్చులు తగ్గించడమే లక్ష్యం
- చిరిగిన నోట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం



ముంబై, దేశంలో త్వరలోనే ప్లాస్టిక్ ఆధారిత కరెన్సీ నోట్లు చలామణిలోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. నగదు వినియోగం నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త తరహా పాలిమర్ నోట్ల ప్రవేశంపై దృష్టి సారించినట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన బోర్డు సమావేశాల్లో ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వినియోగంలో ఉన్న కాగితపు నోట్లతో పోలిస్తే ప్లాస్టిక్ నోట్లు ఎక్కువకాలం మన్నడంతో పాటు నిర్వహణ వ్యయం కూడా తగ్గే అవకాశాలు ఉండటంతో ఆర్‌బీఐ ఈ దిశగా అడుగులు వేస్తోంది. దేశంలో కరెన్సీ నోట్ల ముద్రణ ఖర్చులు గణనీయంగా పెరుగుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో మాత్రమే నోట్ల ముద్రణ కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చినట్లు సమాచారం. నోట్ల తయారీ, రవాణా, భద్రత, పాడైన నోట్ల మార్పిడి వంటి

➢ మిగతా 2వ పేజీలో..



## సమాచార హక్కుపై చర్చ

- ఆర్టీఐ కార్యకలాపాలపై సమీక్ష
- ముఖ్యమంత్రిని కలిసిన కమిషన్
- ఏడాది పనితీరుపై వివరణ

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్)రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ చీఫ్ కమిషనర్, కమిషనర్లు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషన్‌లో బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భ ంగా జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం అమలు, కమిషన్ కార్యకలాపాలు, ఏడాది కాలంలో చేపట్టిన కార్యక్రమాలపై ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్ర సమాచార హక్కు ప్రధాన కమిషనర్ జి చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కమిషనర్లు పీవీ శ్రీనివాస్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, దేశాల భూపాల్ పాల్గొన్నారు. కమిషన్ పనితీరు, ప్రజలకు

➢ మిగతా 2వ పేజీలో..



## సైనికుల ధైర్యసాహసాలకు నివాళి

- ఆపరేషన్ సిందూర్‌కు రక్షణ మంత్రి ప్రశంసలు
- ఆధునిక యుద్ధ స్వరూపాన్ని ప్రతిబింబించిన ప్రచురణ

న్యూఢిల్లీ, మే29 ఆపరేషన్ సిందూర్ భారత సైనిక చరిత్రలో అపూర్వ విజయంగా నిలిచిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత్ కేవలం నాలుగు రోజుల్లోనే పాకిస్థాన్‌ను కాల్పుల విరమణ కోరే

➢ మిగతా 2వ పేజీలో..

## రైతు డిస్కమ్ ప్రతిపాదనపై కవిత అభ్యంతరం

- తెలంగాణ ఈఆర్‌సీ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న కవిత
- రైతుల భవిష్యత్తుతో ముడిపడిన అంశమని వ్యాఖ్య
- ప్రతిపాదనను తిరస్కరించాలని ఈఆర్‌సీకి విజ్ఞప్తి



హైదరాబాద్, మే29 (అక్షరంన్యూస్) రైతు డిస్కమ్ ఏర్పాటు ప్రతిపాదన తెలంగాణ రైతాంగ భవిష్యత్తును ప్రభావితం చేసే అత్యంత కీలక అంశమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, రైతు డిస్కమ్ ఏర్పాటు ప్రతిపాదనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపై రాష్ట్రంలోని

➢ మిగతా 2వ పేజీలో..



## సమగ్ర ప్రణాళికలపై దృష్టి

- పట్టణ పేదలకు గృహభరోసా
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా
- వేగంగా పనుల ప్రారంభం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, మే29 పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు సౌకర్యవంతమైన, భద్రమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఇళ్లను అందించాలనే లక్ష్యంతో

➢ మిగతా 2వ పేజీలో..



## తెలంగాణలో అంచనాను మించి ధాన్యం ఉత్పత్తి

- అయిన ఆచివరి గింజ వరకు కొంటూనే ఉన్నాం
- తడిసిన ధాన్యం సైతం కొని రైతులను ఆదుకున్నాం
- అదనపు కొనుగోళ్లకు రూ.16,479 కోట్లు ఖర్చు చేశాం
- మీడియా సమావేశంలో మంత్రులు వెల్లడి

హైదరాబాద్,మే29 (అక్షరంన్యూస్) దేశంలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని ఈ మాట కేంద్రమే చెప్పిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గతంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొనుగోళ్ల కంటే ఇప్పుడు ఎక్కువ కొంటున్నాం అన్నారు. సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు పాటిస్తూ చెప్పిన దానికంటే

➢ మిగతా 2వ పేజీలో..

# తీర్పుల ఆలస్యంపై సుప్రీంకోర్టు ఆందోళన

- మూడు నెలల్లో తీర్పు తప్పనిసరి
- తీర్పుల ఆలస్యంపై సుప్రీంకోర్టు ఆందోళన
- బెయిల్ కేసుల్లో వెంటనే తీర్పు ఇవ్వాలని ఆదేశం
- పిటిషనర్లకు త్వరగా న్యాయం అందించాలన్న సూచన

న్యూఢిల్లీ, మే 29(అక్షరంన్యూస్) దేశంలోని హైకోర్టులు కేసుల విచారణ పూర్తయిన తర్వాత తీర్పును రిజర్వ్ చేసి దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచకుండా గరిష్టంగా మూడు నెలల్లోగా తుది తీర్పును వెల్లడించాలని సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తీర్పుల ఆలస్యం కారణంగా పిటిషనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, న్యాయం ఆలస్యమైతే దాని ప్రభావం ప్రజల హక్కులపై పడుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం వెలువడిన ఆదేశాలు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని హైకోర్టులకు వర్తిస్తాయని పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి సభ్యులుగా ఉన్న ధర్మాసనం ఈ మార్గదర్శకాలను జారీ చేసింది. విచారణ పూర్తయిన తర్వాత తీర్పును రిజర్వ్ చేసిన తేదీ నుంచి గరిష్టంగా మూడు నెలల వ్యవధిలోనే తీర్పును ప్రకటించాలని స్పష్టంగా సూచించింది. ముఖ్యంగా వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన కేసుల్లో అంతకంటే ముందుగానే తీర్పు ఇవ్వాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది.

బెయిల్ దరఖాస్తులకు సంబంధించిన కేసుల్లో మరింత వేగంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బెయిల్ కేసులపై విచారణ ముగిసిన రోజే సాధ్యమైనంత వరకు తీర్పు వెల్లడించాలని, ఒకవేళ తీర్పును రిజర్వ్ చేయాల్సి వస్తే మరుసటి రోజుకే ఆదేశాలు వెలువడాలని పేర్కొంది. నిందితుల స్వేచ్ఛకు



➢ మిగతా 2వ పేజీలో..

# తెలంగాణలో అంచనాను మించి ధాన్యం ఉత్పత్తి

అదనంగా కొనుగోలు చేశాం అన్నారు. . దీనికోసం రూ.16,479 కోట్లు ఖర్చు చేశాం. రాష్ట్రంలో చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత మాది అని ఉత్తమ్ తెలిపారు. ధాన్యం సేకరణకు క్షేత్రస్థాయిలో 13వేల వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 2 లక్షల మంది సిబ్బంది సేకరణలో పాల్గొంటున్నారని చెప్పారు. సేకరణ కేంద్రాలకు 20.86 కోట్ల గన్నీ బ్యాగులు పంపామన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రూ.11,050 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామని వివరించారు.

'ధాన్యం సేకరణకు బిహార్, బెంగాల్ కార్మికులపై ఆధారపడి ఉన్నాం. బెంగాల్ ఎన్నికలకు కార్మికులు స్వస్థలాలకు వెళ్లి రావడం ఆలస్యమైంది. మద్దతు ధర కోసం మా ప్రభుత్వం రూ.49 వేల కోట్లు వెచ్చించగా.. గత ప్రభుత్వం రూ.10వేల కోట్లే ఇచ్చింది. ఈ విషయంలో ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఇప్పటికే రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం పండింది.. ఏ రాష్ట్రంలో జరగని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ గా ఉందన్నారు. ధాన్యం సేకరణ విషయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో కనీస మద్దతు ధరకే అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. ఎంఎస్ పీ ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు 16వేల కోట్ల రూపాయలు ఖర్చు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. రాష్ట్రంలో 143 లక్షల టన్నుల ధాన్యం పండితే.. ఇప్పటివరకు 73 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతు ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తున్నామన్నారు. చివరి గింజ వరకు మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. యాసంగిలో రాష్ట్ర ప్రభుత్వం 73 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది..అయితే ఇందులో కేంద్ర ప్రభుత్వం కేవలం 5 లక్షల ధాన్యమే కొనుగోలు చేస్తామని చెబుతోంది.. ఏటా తెలంగాణ నుంచి ధాన్యం కొనుగోళ్లను తగ్గిస్తూ వస్తోంది. ధాన్యం కొనుగోళ్లు పెంచాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోవడం లేదు. బీజేపోళ్లు ధర్నా చేసుడు కాదు.. ఢిల్లీకి వెళ్లి వడ్లను కొనాలని కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్లకు 16వేల కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు చేశామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న చివరి గింజ వరకు ధాన్యం సేకరణ జరగుతుందన్నారు. ధాన్యం సేకరణలో 2వేల మిల్లులు పనిచేస్తున్నాయన్నారు. ధాన్యం తరలించేందుకు 13వేల వాహనాలు సిద్దంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో హమాలీల కొరత ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ ధాన్యం కొనుగోలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

బీఆర్ ఎస్ హయాంలో ఏడాదికి 15వేల ఇస్తే కాంగ్రెస్ హయాంలో 49వేల కోట్లు ఇస్తున్నామన్నా రు మంత్రి.. తెలంగాణలో 60 లక్షల టన్నుల ధాన్యం కొంంటే.. ఏపీలో 24 లక్షలే కొన్నరని పోల్చి చెప్పారు. ఇప్పటివరకు రూ.11వేల 50కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. రెండున్నరేళ్లలో రూ.36వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. వడ్లను కొన్న 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. చివరి గింజ కొనేవరకు కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని, ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన 10వేల 214 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

## సౌర గ్రామాల దిశగా తెలంగాణ ముందడుగు

రెండు కిలోవాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్ వ్యవస్థలను ఆయన ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ స్వావలంబన సాధించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సౌర విద్యుత్ వినియోగం పెరగడం ద్వారా విద్యుత్ వ్యయం తగ్గడమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తొలి విడతగా 81 గ్రామాలను మోడల్ సోలార్ గ్రామాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి రెండు కిలోవాట్ల సౌర విద్యుత్ వ్యవస్థలు, వ్యవసాయ మోటార్లకు 7.5 కిలోవాట్ల సామర్థ్యం గల సౌర ప్యానెల్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమానికి సుమారు రూ.1,380 కోట్ల వ్యయంతో పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఖమ్మం జిల్లాకు ఈ పథకంలో ప్రత్యేక ప్రాధాన్యం లభించిందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జిల్లాలో 27 గ్రామాలను ఎంపిక చేసి రూ.445 కోట్ల వ్యయంతో 16,837 గృహాలకు సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసే పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో పనులు పురోగతిలో ఉండగా, త్వరలోనే పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.సౌర విద్యుత్ ద్వారా గృహ అవసరాలను తీర్చుకోవడంతో పాటు అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఆదాయం పొందే అవకాశం ఉందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. రైతులు కూడా సౌర విద్యుత్ ఆధారిత మోటార్లను వినియోగించడం ద్వారా విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవచ్చని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ హిత అభివృద్ధి, స్వచ్ఛ ఇంధన వినియోగం, గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధి లక్ష్యాలతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సౌర విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మోడల్ సోలార్ గ్రామాల కార్యక్రమం విజయవంతమైతే భవిష్యత్తులో మరిన్ని గ్రామాలకు ఈ పథకాన్ని విస్తరించే అవకాశాలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

# తీర్పుల ఆలస్యంపై సుప్రీంకోర్టు ఆందోళన

సంబంధించిన అంశాల్లో అనవసర జాప్యం ఉండకూడదని స్పష్టం చేసింది. బెయిల్ లేదా విడుదలకు సంబంధించిన ఆదేశాలు వెలువడిన వెంటనే వాటిని జైలు అధికారులకు త్వరితగతిన చేరవేయాలని కూడా సుప్రీంకోర్టు సూచించింది. బెయిల్ మంజూరైన వ్యక్తులు అన్ని విధానాలు పూర్తి చేసుకుని వీలైతే అదే రోజు విడుదల కావాలని, అది సాధ్యంకాకపోతే కనీసం మరుసటి రోజుకైనా విడుదల జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఈ విషయంలో పరిపాలనా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించింది.కేవలం హైకోర్టులకే కాకుండా కింది స్థాయి కోర్టులు కూడా ఇదే విధానాన్ని అనుసరించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అండర్‌ట్రయల్ ఖైదీలకు సంబంధించిన వ్యవహారాల్లో తీర్పులు వెలువడిన వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించి, అవసరమైన ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించింది. ఖైదీలు అనవసరంగా జైలులో ఉండకుండా చర్యలు తీసుకోవడం న్యాయవ్యవస్థ బాధ్యత అని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం ఈ ఆదేశాలను జారీ చేసిన సుప్రీంకోర్టు, న్యాయం కోసం వేలాది మంది పిటిషనర్లు కోర్టుల ఎదుట ఎదురుచూస్తున్న పరిస్థితిని గుర్తు చేసింది. వారికి త్వరగా న్యాయం అందించడం న్యాయవ్యవస్థ కనీస కర్తవ్యమని పేర్కొంటూ, తీర్పుల జాప్యాన్ని తగ్గించేందుకు ఈ మార్గదర్శకాలు ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేసింది.

## సమాచార హక్కుపై చర్చ

సమాచార హక్కు చట్టం ద్వారా అందుతున్న సేవల గురించి ముఖ్యమంత్రికి సమగ్ర నివేదిక సమర్పించినట్లు సమాచారం.గత ఏడాది కాలంలో సమాచార హక్కు చట్టం కింద వచ్చిన దరఖాస్తులు, అప్పీలు, ఫిర్యాదుల పరిష్కారం, కమిషన్ చేపట్టిన అవగాహన కార్యక్రమాల గురించి కూడా చర్చించారు. ప్రజలకు పారదర్శక పాలన అందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తోందని కమిషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనం పెంపొందించడంలో ఈ చట్టం ప్రాధాన్యాన్ని వివరించారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు ప్రభుత్వ వ్యవహారాలపై అవగాహన పెరుగుతోందని సమావేశంలో అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. సమాచారాన్ని సకాలంలో అందించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. కమిషన్ పనితీరును మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలపై కూడా వివరాలు అందించారు.రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం అమలును మరింత బలోపేతం చేయాల్సిన అవసరంపై సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడంతో పాటు సమాచార హక్కు దరఖాస్తుల పరిష్కారంలో జాప్యాలను తగ్గించే చర్యలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు. పారదర్శక పరిపాలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ భేటీ సందర్భంగా కమిషన్ సభ్యులు తమకు సహకరిస్తున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సమాచార హక్కు చట్టం లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల హక్కుల పరిరక్షణకు కమిషన్ నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేశారు.

## సమగ్ర ప్రణాళికలపై దృష్టి

తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేస్తోంది. రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అర్బన్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై పలు కీలక అంశాలను చర్చించారు. పట్టణాల్లో నివసించే పేదలకు ఉపాధికి ఆటంకం కలగకుండా గౌరవప్రదమైన జీవనం అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన అర్బన్ ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం అమలుపై సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. క్యూర్ పరిధిలోని ఇరవై నాలుగు నియోజకవర్గాల్లో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో అధికారులు రూపొందించిన పలు నమూనా డిజైన్లను మంత్రి పరిశీలించారు. నిర్మాణ నాణ్యతతో పాటు భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకొని రూపకల్పనలు ఉండాలని స్పష్టం చేశారు.రాబోయే నలభై నుంచి యాభై సంవత్సరాల అవసరాలను ముందుగానే అంచనా వేసి నిర్మాణాలు చేపట్టాలని మంత్రి సూచించారు. కేవలం నివాస గృహాల నిర్మాణంతో సరిపెట్టకుండా, ప్రజల జీవన విధానం, జనాభా పెరుగుదల, పట్టణ విస్తరణ వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సమగ్ర మౌలిక సదుపాయాలతో కూడిన కాలనీల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ప్రతి గృహ సముదాయంలో డ్రైనేజీ వ్యవస్థ, వాహనాల పార్కింగ్ సదుపాయాలు, వాణిజ్య అవసరాలకు అనువైన స్థలాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు. స్థానిక పరిస్థితులను బట్టి అవసరమైతే పది అంతస్తుల వరకు భవనాలు నిర్మించే అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించారు. పట్టణాల్లో భూమి కొరతను దృష్టిలో ఉంచుకొని నిలువు నిర్మాణాలపై దృష్టి సారించాలని తెలిపారు.హాల్, పడకగది, వంటగది, స్నానగది వంటి విభాగాల రూపకల్పనలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విశాలత ఉండాలని మంత్రి పేర్కొన్నారు. వాస్తు అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని కుటుంబాలు సౌకర్యవంతంగా జీవించేలా నమూనాలు రూపొందించాలని సూచించారు. పేద కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రతి ఇంటి రూపకల్పన ఉపయోగపడే విధంగా ఉండాలని స్పష్టం చేశారు. పార్కింగ్‌తో పాటు చిన్న వ్యాపారాల నిర్వహణకు అనువైన షాపుల ఏర్పాటుకు కూడా అవకాశం కల్పించాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి, అక్కడి ప్రజలకు అదే ప్రాంతంలో గృహాలు నిర్మించి అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని మంత్రి తెలిపారు. ప్రజలు తమ ఉపాధి కేంద్రాలకు దూరం కాకుండా నివాసాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన అనంతరం తుది డిజైన్లను ఖరారు చేసి, యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు రోజువారీ కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో పట్టణ పేదలకు నాణ్యమైన గృహాలు అందించే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## సిద్ధరామయ్య రాజీనామా ఆమోదం

డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి బాధ్యతల అవకాశం

కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయంతో కీలక పరిణామం

బెంగుళూరు, మే29 కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమర్పించిన రాజీనామాను గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అధికారికంగా ఆమోదించారు. ఈ మేరకు రాజ్‌భవన్ నుంచి నోటిఫికేషన్ విడుదలైంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 164(1) ప్రకారం తనకు ఉన్న అధికారాలను వినియోగిస్తూ సీఎం రాజీనామాను స్వీకరిస్తున్నట్లు గవర్నర్ ప్రకటించారు. అలాగే సిద్ధరామయ్య నేతృత్వంలోని మంత్రిమండలిని తక్షణమే రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. గురువారం రోజున సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను లోక్‌భవన్‌లో గవర్నర్ ప్రత్యేక కార్యదర్శికి అందజేశారు. గవర్నర్ నగరానికి దూరంగా ఉన్న నేపథ్యంలో రాజీనామా పత్రాన్ని అధికారుల ద్వారా సమర్పించినట్లు సమాచారం. అనంతరం గవర్నర్ అధికారికంగా ఆమోదం తెలపడంతో రాష్ట్రంలో నాయకత్వ మార్పునకు మార్గం సుగమమైంది.

అయితే కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు తాత్కాలిక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య కొనసాగాలని గవర్నర్ సూచించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తయ్యే వరకు పరిపాలనా వ్యవహారాలను కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. దీంతో కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం జరిగే వరకు ప్రస్తుత వ్యవస్థ కొనసాగనుంది. ఈ పరిణామాల మధ్య ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. కాంగ్రెస్ హైకమాండ్‌తో ఢిల్లీలో జరిగిన చర్చల అనంతరం ఆయనను తదుపరి ముఖ్యమంత్రిగా ఎంపిక చేసే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. అధికార బదిలీకి సంబంధించిన తుది నిర్ణయంపై కాంగ్రెస్ అగ్రనేతలతో సంప్రదింపులు కొనసాగుతున్నట్లు సమాచారం.

# రైతు డిస్కమ్ ప్రతిపాదనపై కవిత అభ్యంతరం

33 జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని ఈఆర్‌సీని కోరారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే అంశాన్ని పరిమిత స్థాయిలో చర్చించడం సరైన పద్ధతి కాదన్నారు. తెలంగాణలో రైతులు ఎంతో కష్టపడి 29 లక్షల బోర్లు ఏర్పాటు చేసుకున్నారని, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత విద్యుత్ రంగంలో భారీ పెట్టుబడులు పెట్టడం వల్ల వ్యవసాయ రంగం గణనీయంగా అభివృద్ధి చెందిందని కవిత పేర్కొన్నారు. గతంలో సుమారు 20 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసే తెలంగాణ ప్రస్తుతం కోటి 40 లక్షల టన్నుల ధాన్యాన్ని పండించే స్థాయికి చేరుకుందని అన్నారు. ఈ అభివృద్ధికి నిరంతర విద్యుత్ సరఫరా ప్రధాన కారణమని, రైతు డిస్కమ్ వల్ల ఆ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు.

రైతు డిస్కమ్ ప్రతిపాదన నిజంగా రైతులకు మేలు చేసేదైతే ప్రభుత్వం దానిని ఎందుకు రహస్యంగా ఉంచిందని కవిత ప్రశ్నించారు. గత ఆరు నెలలుగా ఈ అంశాన్ని ప్రజలకు తెలియకుండా ఉంచారని ఆరోపించారు. అసెంబ్లీలో చర్చించకుండా, రైతు సంఘాలతో సంప్రదించకుండా ముందుకు తీసుకెళ్లడం అనుమానాలకు తావిస్తోందన్నారు. రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసే ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయలేదని విమర్శించారు. డిస్కమ్‌ల ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం చేస్తున్న వాదనలను కూడా కవిత ప్రస్తావించారు. ఇప్పటికే డిస్కమ్‌లకు వేల కోట్ల రూపాయల బకాయిలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని, ఆర్థిక సంక్షోభానికి మొదటి బాధ్యుడు ప్రభుత్వమేనని పేర్కొన్నారు. డిస్కమ్‌లు భారీ నష్టాల్లో ఉన్నాయని చెబుతూ కొత్త సంస్థను ఏర్పాటు చేయడం వల్ల సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులకు, ఉచిత విద్యుత్ పథకాలకు సంబంధించిన సబ్సిడీ మొత్తాలను ప్రభుత్వం సకాలంలో చెల్లిస్తే ప్రస్తుత వ్యవస్థనే బలోపేతం చేయవచ్చని అభిప్రాయపడ్డారు.రైతు డిస్కమ్ అమలులో ఉద్యోగుల అంశం కూడా ఆందోళన కలిగిస్తోందని కవిత పేర్కొన్నారు. లక్షలాది వ్యవసాయ కనెక్షన్లకు సేవలు అందించాల్సిన పరిస్థితిలో తక్కువ సంఖ్యలో సిబ్బందిని కేటాయించడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, నిర్వహణ పనులు తీవ్రంగా ప్రభావితమవుతాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న వ్యవస్థలోనే సమస్యలను పరిష్కరించవచ్చని, కొత్త డిస్కమ్ ఏర్పాటు వల్ల రైతులకు అదనపు ప్రయోజనం ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతు డిస్కమ్ ఏర్పాటు ప్రతిపాదనపై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కవిత కోరారు. పైలట్ ప్రాజెక్టు అమలు చేసి ఫలితాలను పరిశీలించిన తర్వాత మాత్రమే ముందుకు వెళ్లాలని సూచించారు. రైతులు ఎప్పుడూ ప్రత్యేక డిస్కమ్ కోరలేదని, ఈ ప్రతిపాదన వ్యవసాయ రంగానికి నష్టం కలిగించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈఆర్‌సీ రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదనను తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రైతుల భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయాల్లో ప్రభుత్వం పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు.

## ప్లాస్టిక్ నోట్లకు ఆర్‌బీఐ సిద్ధం

అంశాలు ఆర్థిక భారం పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో దీర్ఘకాలం ఉపయోగపడే పాలిమర్ నోట్లు ఆర్థికంగా ప్రయోజనకరంగా ఉంటాయని అధికారులు భావిస్తున్నారు.కొత్త నోట్ల ప్రవేశానికి అనుగుణంగా దేశవ్యాప్తంగా ఏటీఎం యంత్రాల్లో సాంకేతిక మార్పులు చేపట్టే అవకాశం ఉంది. ప్లాస్టిక్ నోట్ల మందం, నిర్మాణం, గుర్తింపు విధానం భిన్నంగా ఉండటంతో నగదు పంపిణీ వ్యవస్థను నవీకరించాల్సి ఉంటుంది. ఇందుకోసం ముందుగా కొన్ని ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా నోట్లను విడుదల చేసి వాటి పనితీరును పరిశీలించే యోచనలో ఆర్‌బీఐ ఉన్నట్లు తెలుస్తోంది. డిజిటల్ చెల్లింపులు వేగంగా పెరుగుతున్నప్పటికీ దేశంలో నగదు చలామణి మాత్రం తగ్గడం లేదు. మార్కెట్లో భారీ స్థాయిలో నగదు వినియోగం కొనసాగుతోంది. ఈ కారణంగా కొత్త నోట్ల ముద్రణ అవసరం కూడా పెరుగుతోంది. ముఖ్యంగా చిన్న వ్యాపారాలు, గ్రామీణ ప్రాంతాలు, దినసరి లావాదేవీల్లో ఇప్పటికీ నగదు ప్రధాన పాత్ర పోషిస్తోంది.ప్రస్తుతం ఆర్‌బీఐ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో చిరిగిపోయిన, పాడైన నోట్ల నిర్వహణ ఒకటి. ప్రతి సంవత్సరం కోట్ల సంఖ్యలో పాత నోట్లను వెనక్కి తీసుకుని వాటిని నాశనం చేయాల్సి వస్తోంది. ముఖ్యంగా రూ.100, రూ.500 నోట్లు అధిక వినియోగం కారణంగా త్వరగా పాడవుతున్నాయి. ప్లాస్టిక్ నోట్లు వస్తే వాటి జీవితకాలం ఎక్కువగా ఉండటంతో ఈ సమస్య గణనీయంగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే అనేక దేశాలు పాలిమర్ కరెన్సీని విజయవంతంగా ఉపయోగిస్తున్నాయి. భారతదేశంలో కూడా గతంలో ప్రయోగాత్మకంగా ప్లాస్టిక్ నోట్లను ప్రవేశపెట్టే ప్రయత్నాలు జరిగినప్పటికీ వివిధ కారణాలతో అమలు కాలేదు. అయితే ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం మరింత అభివృద్ధి చెందడంతో ఆర్‌బీఐ మళ్లీ ఈ ప్రతిపాదనను పరిశీలిస్తోంది. ప్రయోగాత్మక పరీక్షలు విజయవంతమైతే రానున్న రోజుల్లో దేశ ప్రజలు ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను ఉపయోగించే అవకాశం ఉంది.

# సైనికుల ధైర్యసాహసాలకు నివాళి

పరిస్థితికి తీసుకువచ్చిందని ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు భారత్ ఎదుర్కొన్న ఇతర యుద్ధాలతో పోలిస్తే ఆపరేషన్ సిందూర్ పూర్తిగా భిన్నమైనదిగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన ప్రత్యేక స్మారక ప్రచురణను విడుదల చేసిన సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పుస్తకం కేవలం చారిత్రక సంఘటనల సమాహారం మాత్రమే కాదని, యుద్ధంలో పాల్గొన్న భారత సైనికుల వ్యక్తిగత అనుభవాలను కూడా ఆవిష్కరిస్తుందని తెలిపారు. ఆధునిక యుద్ధంలో నాయకత్వం, ధైర్యం, ఒత్తిడిలో సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఎంత కీలకమో ఈ ప్రచురణ ద్వారా తెలుస్తుందని చెప్పారు.

ఆపరేషన్ విజయవంతం కావడంలో భారత సైనికులు చూపిన అంకితభావం, త్యాగం, పట్టుదల ఈ పుస్తకంలో ప్రతిబింబించాయని రక్షణ మంత్రి పేర్కొన్నారు. యుద్ధరంగంలో సైనికులు ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని అధిగమించిన విధానం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. దేశ భద్రత కోసం సైన్యం చేస్తున్న త్యాగాలను ప్రజలు అర్థం చేసుకోవడానికి ఈ ప్రచురణ ఉపయోగపడుతుందని వివరించారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు సైనికులు చెల్లిస్తున్న మూల్యం ఎంతో గొప్పదని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. వారి సేవలు, త్యాగాలకు గౌరవం ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. దేశ రక్షణ కోసం సైన్యం చేస్తున్న కృషిని గుర్తించి, ప్రజలు కూడా బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని సూచించారు.ఆపరేషన్ సిందూర్‌ను అమలు చేసిన ప్రతి సైనికుడికి ఈ ప్రచురణ ఒక నివాళిగా నిలుస్తుందని ఆయన చెప్పారు. యుద్ధ విజయాల వెనుక ఉన్న మానవీయ కోణాన్ని ప్రజలకు చేరవేసే ప్రయత్నంగా ఈ పుస్తకాన్ని అభివర్ణించారు. భారత సైనికుల అచంచల దేశభక్తి, సేవా తత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ భద్రత, సార్వభౌమత్వ పరిరక్షణలో భారత సాయుధ దళాలు పోషిస్తున్న పాత్రను గుర్తు చేస్తూ, ఆపరేషన్ సిందూర్ విజయగాథను మరింత మందికి చేరవేయాల్సిన అవసరం ఉందని రక్షణ మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ప్రచురణ ద్వారా దేశ ప్రజలు సైనికుల సేవలను మరింత దగ్గరగా అర్థం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జియంలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 29 అక్షరం న్యూస్:

జూన్ 2 తేదీన నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల కోసం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో చేయవలసిన ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు వారు మాట్లాడుతూ ఈ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసే వివిధ రకాల స్టాల్స్, సభ ప్రాంగణం, అమర వీరుల స్తూపం వద్ద ఏర్పాట్లను ఏ విధంగా చేయాలో అలాగే వేడుకలకు హాజరైయ్యే వారికీ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచిస్తూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు, పరిసర ప్రాంతాల వారు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలని పేర్కొన్నారు. వారి తో పాటు ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్వో టుజియం పి.రాజారెడ్డి, ఐ ఈ డిజియం బి.టి. మురళీ కృష్ణ, సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా వర్క్ షాప్ డిజియం చక్రవర్తి, ఇంచార్జ్ సెక్యూరిటీ అధికారి కోల శ్రీనివాస్, తో పాటు ఇతర అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## కే శ్రీనివాస్ కు మాల సంఘం బహుజన సంఘాల ఆధ్వర్యంలో నివాళి



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని మాల సంఘం, దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో కోడం శ్రీనివాస్‌కు ఘన నివాళులు అర్పించారు. ప్రముఖ వైద్యుడు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ దయానంద్ వద్ద అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కోడం శ్రీనివాస్ ఆకస్మికంగా వడదెబ్బతో మృతిచెందడం పట్ల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మాలెం మధు మాట్లాడుతూ.. కోడం శ్రీనివాస్ వైద్యుల వద్ద మాత్రమే కాకుండా సామాన్య ప్రజల్లోనూ మంచి మనసున్న వ్యక్తిగా గుర్తింపు పొందారని తెలిపారు. నిరుపేదలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు డబ్బులు లేకపోయినా వైద్యులతో మాట్లాడి వారికి సహాయం అందించే ప్రయత్నం చేసేవారని పేర్కొన్నారు. అలాంటి సేవాభావం కలిగిన వ్యక్తి మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నేలకంటి రాము, మేకల సమ్మయ్య, పిట్టల వెంకటి, నూకల మొండి, నంది నరేష్, కొండా సురేష్, బొమ్మక వెంకటేశ్వర్లు, ఎరుకల లింగమూర్తి, పల్లె బాబు, నంది నాగేష్, బొమ్మక జగదీష్, బైరం వేణు, చింతల సతీష్, యుగేందర్ ప్రేమ్, పేద రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్‌ను కలిసిన రాష్ట్ర అధ్యక్షులు సుధమల్ల ఆనంద్ గౌడ్, ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ ని రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు సుధమల్ల ఆనంద్ గౌడ్ నూతనంగా నియమితులైన రాష్ట్ర ఓబీసీ మోర్చా కమిటీ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుధమల్ల ఆనంద్ గౌడ్ రాష్ట్రంలో ఓబీసీ మోర్చా బలోపేతం, పార్టీ విస్తరణతో పాటు సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ తో చర్చించారు. డాక్టర్ కె. లక్ష్మణ్ గారు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలు మరియు ఓబీసీ వర్గాల సంక్షేమ అంశాలపై సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి కందుల సంధ్యారాణి , పాలకుర్తి మండల అధ్యక్షులు మెరుగు నరేష్ పాల్గొని జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించారు.

## సింగరేణి సీఎండీ బుద్ధప్రకాశ్ జ్యోతి

# రామగుండం-1 ఏరియాలో విస్తృత పర్యటన

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి ఐఏఎస్ రామగుండం-1 ఏరియాలో విస్తృతంగా పర్యటించి గనుల ఉత్పత్తి, కార్మిక సంక్షేమం, భద్రతా చర్యలు, కంపెనీ కల్పిస్తున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు.

పర్యటనలో భాగంగా జీడీకే-11 ఇన్‌క్లైన్ గనిని సందర్శించిన సీఎండీ ఉద్యోగులు, అధికారులు, కార్మికులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. సంస్థ అభివృద్ధికి కార్మికుల సూచనలు కోరుతూ ప్రస్తుత పరిస్థితులు, బొగ్గు ఉత్పత్తి పెంపు, ఉత్పాదకత, నాణ్యత మెరుగుదల, భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు.

సింగరేణి సంస్థకు ఉన్న అనుభవం, క్రమశిక్షణ, సమిష్టి పనితత్వం సంస్థను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని పేర్కొన్నారు. ఉత్పత్తి పెంపుతో పాటు కార్మిక సంక్షేమం, భద్రతకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గనిలో ఏర్పాటు చేసిన ఐదో మాన్ రైడింగ్ వ్యవస్థను ప్రారంభించారు. ఈ వ్యవస్థ ద్వారా గని ఉపరితలం నుంచి భూగర్భ పనిస్థలాలకు కార్మికులు సురక్షితంగా, వేగంగా, సౌకర్యవంతంగా చేరుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. దీని వల్ల కార్మికుల శారీరక శ్రమ గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. మాన్ రైడింగ్ వ్యవస్థ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులను అభినందించి సన్మానించారు. ఉద్యోగుల అంకితభావం, కృషిని ప్రశంసించారు. డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ మాట్లాడుతూ జీడీకే-11 గని సింగరేణిలో అత్యధిక యాంత్రీకరణ కలిగిన, అత్యధిక ఉత్పాదకత సాధిస్తున్న రెండవ అతిపెద్ద గని అని తెలిపారు. ఆధునిక యంత్రాలను సమర్థవంతంగా వినియోగించి నిర్వహణ వ్యయాన్ని తగ్గిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సూచించారు. డైరెక్టర్ ప్రాజెక్టులు, ప్రణాళికలు కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమిష్టిగా పనిచేసి నష్టాలు లేకుండా లాభాల దిశగా సంస్థను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రస్తుతం ఒక మిలియన్ టన్నుల ఉత్పత్తిని భవిష్యత్తులో 1.5 మిలియన్ టన్నుల ప్రాజెక్టుగా అభివృద్ధి చేసే దిశగా అందరూ సహకరించాలని కోరారు.





తదుపరి సీఎండీ జీడీకే-5 ఓపెన్‌కాస్ట్ గనిని సందర్శించి బొగ్గు, మట్టి తొలగింపు ఉత్పత్తి, రవాణా, యంత్రాల వినియోగం, ఉత్పాదకతపై సమీక్ష నిర్వహించారు. కేటాయించిన లక్ష్యాలను భద్రత, సామర్థ్యం, నాణ్యతను కాపాడుతూ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం రామగుండం-1 ఏరియాలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియాన్ని సందర్శించి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం అందిస్తున్న క్రీడా, వినోద సదుపాయాలను పరిశీలించారు. ఉద్యోగుల ఆరోగ్యం, సంక్షేమం కోసం క్రీడలు, ఆరోగ్యకరమైన వినోద కార్యక్రమాలను ప్రోత్సహించాలని సూచించారు. తరువాత రామగుండం-1 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, భద్రతా ప్రమాణాలు, నాణ్యత, వ్యయ నియంత్రణ, భవిష్యత్ లక్ష్యాల సాధనపై సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు. అన్ని ఏరియాలు సమన్వయంతో పనిచేస్తూ కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. అనంతరం వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగుల పనితీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విద్యుత్, యాంత్రిక విభాగం ఎం. తిరుమలరావు, ఏఐటీయూసీ అధ్యక్షుడు వి. సీతారామయ్య, బొగ్గు రవాణా కార్యనిర్వాహక సంచాలకుడు, ప్రధాన విజిలెన్స్ అధికారి బి. వెంకన్న, రామగుండం-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ మధుసూదన్, రామగుండం-2 ఏరియా ఇన్‌ఛార్జి జనరల్ మేనేజర్ రాముడు, మార్కెటింగ్ విభాగం ప్రధాన అధికారి టి. శ్రీనివాస్, జీడీకే-11 గ్రూప్ ఏజెంట్ చిల్కా శ్రీనివాస్, జీడీకే-11 ఇన్‌క్లైన్ మేనేజర్ బి. మల్లేశం, డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, శాఖ కార్యదర్శి రంగు శ్రీనివాస్, జీఎంకు ప్రత్యేక అధికారి కె. చంద్రశేఖర్, ప్రాజెక్టు అధికారి రమేష్, మేనేజర్ అనిల్ గాబలే తదితరులు పాల్గొన్నారు.

వివిధ విభాగాల శాఖాధిపతులు, అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అర్జీ వన్ లో కార్మికుల సమస్యలను పరిష్కరించండి

- **జిడికె 11వ ఇంక్లైన్ లో సి అండ్ ఎండి కి సమస్య లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చిన ఏఐటియుసి నాయకులు.**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలో కార్మికులు ఎదుర్కొంటున్న తాగునీరు, వైద్యం, మెటీరియల్ సరఫరా వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి), అర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో సింగరేణి చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను పేర్కొన్నారు. శుక్రవారం సి అండ్ ఎండి జ్యోతి బుద్ద ప్రకాశ్ రామగుండం ఏరియా వన్ లోని జిడికె 11వ ఇంక్లైన్ కు వచ్చిన సంధర్భంగా ముందుగా ఆయనకు పూల బోకె అందించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం వినతి పత్రంలో ప్రధాన డిమాండ్లను రంగు శ్రీను వివరించారు. ముఖ్యంగా అర్జీ వన్ లో రూ. 20 కోట్లతో నిర్మిస్తున్న గ్రావిటీ వాటర్ ఫిల్టర్ బెడ్ పనులు వెంటనే పూర్తి చేసి శుద్ధి చేసిన త్రాగునీరు అందించాలని, ఏరియా హాస్పిటల్‌లోని క్యాథలాబ్ బోర్డు పేరును "సింగరేణి క్యాథలాబ్"గా మార్చాలని, మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ల కు ఉద్యోగాలు ఇవ్వాలని, గనుల్లో పాత యంత్రాల స్థానంలో కొత్త యంత్రాలు ఏర్పాటు చేసి ఉత్పత్తికి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఓసిపి-5 లో కొత్త డంపర్లు, షావల్స్, లోడర్లు మంజూరు చేయాలని, సి.ఎస్.ఆర్ నిధులను ప్రభుత్వ పథకాల కు కాకుండా కార్మిక కాలనీలు, ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని, ఏరియా హాస్పిటల్ లో పూర్తిస్థాయి డాక్టర్లను నియమించి, అవసరమైన వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని. అండర్‌గ్రౌండ్ మైన్స్‌లో డ్రిల్ బిట్లు, డ్రిల్ రాడ్స్, హ్యాండ్ గ్లౌసులు, శిలలు, నట్-బోల్ట్స్ తదితర మెటీరియల్ సరఫరాను మెరుగుపరచాలని,. అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో కార్మికుల సౌకర్యార్థం కఫ్ బోర్డ్స్ వెంటనే ఏర్పాటు చేయాలని, తక్షణమే పై సమస్యల ను పరిష్కరించాలని సి అండ్ ఎం డి ని కోరడం జరిగిందని రంగు శ్రీను పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ లు మాట్లాడగా, నాయకులు మాదన మహేష్, ఎస్ వెంకట్ రెడ్డి, సిద్దమల్ల రాజు, పి.విజయలక్ష్మి, సిర్ర మల్లికార్జున్, నాయిని శంకర్, గొడిశల నరేశ్, చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం రైల్వేస్టేషన్లో ఎన్టిపిసి ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమాలలో భాగంగా ఎన్‌టీపీసీ రామగుండం, దక్షిణ మధ్య రైల్వే సహకారంతో రామగుండం రైల్వే స్టేషన్‌లో నుక్కడ్ నాటకం నిర్వహించింది. ప్రజల్లో పరిశుభ్రత, పారిశుధ్యం మరియు సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించేందుకు గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ (జీఈఎం) బాలికలు ఈ కార్యక్రమాన్ని ప్రదర్శించారు. కార్యక్రమానికి ఎన్‌టీపీసీ రామగుండం ఈడీ (ఆర్ అండ్ టీ) చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెచ్ఓహెచ్ఆర్ సాగర్ రంజన్ సాహూ, హెచ్ఆర్ బృందం, ఎంజీఆర్ మరియు ఎఫ్ఎం విభాగాల అధికారులు పాల్గొన్నారు. నాటికల ద్వారా ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరాన్ని జీఈఎం బాలికలు చక్కగా వివరించారు. స్వచ్ఛ భారత్ లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని సందేశం ఇచ్చారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు మజ్జిగ పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ ఎన్టిపిసి జ్యోతి నగర్ ప్రగతి క్లబ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎండల తీవ్రతతో అలసిపోతున్న కాంట్రాక్ట్ కార్మికులకు చల్లని ఉపశమనం కలిగిస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ ఎన్టిపిసి జ్యోతి నగర్ ప్రగతి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కొమురవెల్లి సుధాకర్ నిర్వహణలో ఎన్టిపిసి లేబర్ గేట్ టు ఎదుట సుమారు 1000 మంది కాంట్రాక్ట్ కార్మికులకు మజ్జిగ అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బుర్ర శంకర్ గౌడ్ కార్మికులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు. క్లబ్ సభ్యులు మిట్టపల్లి అనిల్ రావు, గుండేటి కిషోర్, బుర్ర దేవేందర్ గౌడ్ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ వాసవి చీఫ్ ఆర్గనైజర్ కొమరవెల్లి రాహుల్, లక్ష్మణమూర్తి ఇతర సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

"మనిషికి సేవే మహోన్నత ధర్మం" అనే సందేశాన్ని చాటుతూ వేసవి వేడిలో కార్మికులకు చల్లని మజ్జిగ అందించి క్లబ్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు.

## టీచర్స్ కాలనీలో కాలువలపై ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించండి... మేయర్ మహంకాళి స్వామి



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

టీచర్స్ కాలనీ లో కాలువపై ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి వరద కాలువ నిర్మాణ పనులు ప్రారంభించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ , పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో కలిసి శుక్రవారం టీచర్స్ కాలనీ , శ్రీ నగర్ కాలనీ సందర్శించారు. వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా అంతరాయం కలగకుండా ఉండేందుకు వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. డి ఎం ఎఫ్ టి నిధులు రూ 4 కోట్లలో భాగంగా ప్రతిపాదించిన ఈ కాలువ నిర్మాణం త్వరితగతిన పూర్తయితే వర్షాకాలంలో వరద ముంపు ఉండదని అన్నారు. పనుల ప్రారంభోత్సవం సందర్భంగా ఎం ఎల్ ఎ జారీ చేసిన ఆదేశాల మేరకు కాలువపై వెలసిన అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించాలని అన్నారు. శనివారం నుండి పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన వెంట కార్పొరేటర్లు వడ్లూరి రవి , గట్ల రమేష్ , చిదురాల నాగరాజు , బాలసాని తిరుపతి , టి పి ఎస్ నవీన్ , ఎ ఇ తేజస్విని తదితరులు ఉన్నారు.

## బాధితునికి భరోసా గా కాంగ్రెస్ పార్టీ నాయకులు



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ /మే30(అక్షరం న్యూస్ )

కొత్తగూడ మండలం చెరువు ముందు తండా చెందిన వాంకుడోత్ గోపాల్ కూతురు చిన్నారి జాను ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో పాలై ఆర్థికంగా చితికిపోయి ఉన్నారు ఈ విషయాన్ని గమనించిన స్థానిక నాయకులు లిరాష్ట్ర మంత్రివర్యులు ధనసరి సీతక్కలి గారికి దృష్టికి తీసుకువెళ్లారు తక్షణమే స్పందించిన లిమంత్రి సీతక్కలి గారు సీఎం సహాయనిధి నుంచి 60 వేల రూపాయల విలువగల చెక్కును మంజూరు చేశారు శుక్రవారం రోజు కొత్తగూడ మండల కేంద్రంలో బాధితుడు గోపాల్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి ఇర్పరాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు చొప్పారి కుమార్, బ్లాక్ జనరల్ సెక్రటరీ కాయతోజు ఉపేంద్ర చారి, టౌన్ అధ్యక్షులు వెలుదండి వేణు తదితరులు పాల్గొన్నారు,,

## పోలీసులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ల మధ్య సమన్వయం అవసరం :పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

- **కేసుల విచారణ,శిక్షల శాతం పెంపుపై సీపీ అంబర్ కిషోర్ ఝా సమీక్ష**



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదయ్యే కేసుల విచారణలో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా పోలీసు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాల్లో నమోదయ్యే వివిధరకాల కేసుల్లో దర్యాప్తు ప్రారంభం నుంచి కోర్టు విచారణ పూర్తయ్యే వరకు ఎదురయ్యే అంశాలు, సమస్యలపై ఈ రోజు రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,కోర్టు లైజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,కేసుల విచారణలో నిందితులకు శిక్షలు పడేలా చేయడంలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పాత్ర కూడా అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు నుంచి చార్జ్‌షీట్ దాఖలు వరకు జరిగే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కోర్టులో విచారణ సమయంలో అవసరమైన సాక్ష్యాధారాలు, సాక్షులను సరైన విధంగా సమర్పించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.కేసుల దర్యాప్తు సమయంలో బాధితుల వాంగ్మూలాలను నమోదు చేసే వేళ పూర్తి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారంలో ఎక్కడైనా సమన్వయ లోపాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.గుడ్ ట్రయల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా నిందితులకు శిక్షలు పడేలా చర్యలు చేపడితేనే బాధితులకు నిజమైన న్యాయం జరుగుతుందన్నారు.న్యాయాధికారులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ నేరస్థులకు తప్పనిసరిగా శిక్షలు పడే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. భవిష్యత్తులో మరింత సమర్థవంతమైన న్యాయ వ్యవస్థ కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, బాబురావు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు.

# కాచనపల్లి అమరుల త్యాగం వృధా కానివ్వం

- **సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కార్యదర్శి సూర్యం**

మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మే30(అక్షరం న్యూస్ )కొత్తగూడ మండల కేంద్రంలో

కాచనపల్లి అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయ సాధనకై పోరాడాలని సిపిఐ(ఎం.ఎల్ )న్యూడెమొక్రసీ డివిజన్ కార్యదర్శి సూర్యం పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమొక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో కాచనపల్లి అమరవీరులను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాచనపల్లి అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి, విప్లవ జోహార్లు అర్పిస్తూ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమొక్రసీ గూడూరు డివిజన్ కార్యదర్శి సూర్యం మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం కాచనపల్లి అమరవీరులు చేసిన పోరాటాలు, త్యాగాలు వృధా కానివ్వబోము అని నాటి పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.''అమరవీరుల ఆశయాలను గుండెల్లో నింపుకొని, వారు చూపిన బాటలో నడుస్తూ ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే మనం వారికిచ్చే నిజమైన నివాళి అని అన్నారు.



ప్రస్తుత ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఆదివాసి హక్కులను చట్టాలను తుంగలో తొక్కుతున్నాయని దీంతో ఆదివాసీలు పూర్తిగా నష్టపోతున్నారని అన్నారు. ఏజెన్సీలో 1/70 చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, అదేవిధంగా ఏజెన్సీ మండలాలైన కొత్తగూడ గంగారం మండలాల ప్రజలకు సాగునీరు అందించాలని కోరారు. ఆదివాసీల హక్కుల రక్షణకై, పోడు భూముల సాధనకై ఎందరో అమరవీరులు తమ రక్తాన్ని చిందించి నేలకొరిగారని ఆ అమరుల స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా నాయకులు బుర్కా వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి బూర్కాబుచ్చి రాములు,పి వై ఎల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్, జామ్లా, పూర్ణ చందర్, రాజా,బాబీ,గట్టి సతీష్,నగేష్,సదయ్య, సుదర్శన్,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యమాల దిక్సూచి టిపిటిఎఫ్

- **జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య**

మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మే30(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్::తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కొత్తగూడ మండల శాఖ ఆధ్వర్యంలో టి పి టి ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం మండల శాఖ అధ్యక్షులు తీగల రమేష్ గారి అధ్యక్షతన స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ 1944లో ఎలిమెంటరీ టీచర్స్ ఫెడరేషన్ గా, ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ గా, 1980వ దశకంలో తెలంగాణ కు విస్తరింపబడి ,తెలంగాణ ఆవిర్భావం తర్వాత తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గా ఏర్పడి ,ఆనాటి నుండి నేటి వరకు ఉద్యోగ ,ఉపాధ్యాయ ,కార్మిక, కర్షక వర్గాల పక్షాన నిలబడి సమసమాజ స్థాపన కోసం ,ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నటువంటి సంస్థ ఫెడరేషన్ అన్నారు. ఈరోజు ఉపాధ్యాయ సంఘాలుగా చలామణి అవుతున్న సంఘాలన్నీ కూడా టిపిటిఎఫ్ నుండి వేరు కాబడి ఏర్పడిన సంఘాలేనని అన్నారు .అందుకే టి పి టి ఎఫ్ సంస్థ ఉపాధ్యాయ ఉద్యమాలకు దిక్సూచి అన్నారు. నేడు ఉన్నటువంటి పాలకులు ఉద్యోగులకు ,ఉపాధ్యాయులకు రాజ్యాంగబద్ధంగా రావలసిన పి.ఆర్.సి, డి ఏ ఏరియర్స్ గురించి మాట్లాడితే పట్టించుకోవడంలేదని తక్షణమే పిఆర్సి నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు అన్ని చెల్లించాలని కోరారు .ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య విధానం తప్పుల తడకగా ఉందని అందులో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సంబంధించి ఏ ఏ హాస్పిటల్స్ లో చికిత్స తీసుకోవాలనే విషయంలో స్పష్టత లేదన్నారు .ఏ ఏ వ్యాధికి ప్రభుత్వం తరఫున ఎంత చెల్లింపులు చేస్తుంది అనే విషయంలో కూడా స్పష్టత లేదన్నారు .కాబట్టి ఆరోగ్య విధానంలో అస్పష్టంగా ఉన్న అసంబద్దాలను తొలగించి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అన్నారు .ఆగమేఘాల మీద సర్వీస్ బుక్ అప్డేషన్ చేయాలని ఈనెల 31 వరకు గడువు విధించడం సరైన విధానం కాదని కాలపరిమితి పెంచాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేడ.నరసింహారావు గంగారం మండల ప్రధాన కార్యదర్శి పెనుక వీరస్వామి ఉపాధ్యాయులు యాదగిరి, సూర్యనారాయణ ,సిద్దబోయిన.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# డీసిల్టింగ్ విధానం రద్దు చేయాలి

- **సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోఖో**

ములుగు/నూగూరు వెంకటాపురం/మే 29/అక్షరం న్యూస్:-

గోదావరి నది గర్భంలో భారీ యంత్రాలతో ఇసు కను తోడేస్తూ నదీ పర్యావరణ వ్యవస్థకు విఘాతం కలిగిస్తున్న డీసిల్టింగ్ విధానాన్ని రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యు లు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రం లోని భద్రాచలం-పేరూరు రాష్ట్రీయ రహదారిపై సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం,ప్రజాసంఘాల మద్ద తుతో డిసిల్టింగ్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ రాస్తారోఖో చేపట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారి రవికు మార్ మాట్లాడుతూ...ములుగు జిల్లా ఏజెన్సీలో గోదావరి నదిలో ఇసుకను బడా బాబులకు దోచి పెట్టేందుకు ప్రభుత్వం సీతారామ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ పేరుతో డీసిల్టు విధానం ప్రవేశపెట్టి సర్వే చేపట్టిందన్నారు.పర్యావరణ అనుమతులు లేవంటూ కోర్టునిలుపుదల చేసినప్పటికి ఏజెన్సీ మండలాల్లో గోదావరి నదిలో డీసిల్టు విధానానికి అధికారులు సర్వే చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.అనుమతుల ముసుగులో డీసిల్టే షన్ పేరుతో భారీ యంత్రాలతో గోదావరి నది నుంచి విచ్చలవిడిగా




ఇసుకను తరలించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.గోదావరి నదీ పరివాహక ప్రాంతాన్ని దెబ్బతీస్తున్న డీసిల్టింగ్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు.పోల వరం బ్యాక్ వాటర్ తో పెద్ద ఎత్తున ఏజెన్సీలో నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు.పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా ఈ ప్రాంతాన్ని కాపా డుకోవాలన్నారు. గోదావరి నది గర్భాన్ని చీల్చి విధ్వంసానికి పాల్పడుతున్న బడా కాంట్రాక్టర్ల నేరాలను ప్రతిఘటించాలన్నారు.గోదావరి నదిని ధ్వంసం చేయకుండా పర్యావరణానికి నష్టం వాటిల్లకుండా ఇసుక రవాణా జరిగేలా ప్రభు త్వం చర్యలు తీసుకోవాలన్నారు.ఏజెన్సీ ప్రజల ఉపాధికి నష్టం కలగకుండా స్థానికంగా రిజిస్ట్రే షన్ అయిన గిరిజన సొసైటీలకు మాత్రమే ఇసుక తరలింపు తవ్వకాలు కేటాయించా లన్నారు.ఏజెన్సీ గిరిజన చట్టమైన పేసా చట్టాన్ని కేంద్రంలోని నరేంద్ర మోడీ,రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు గౌరవించా లన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజన చట్టాలను పర్యావ రణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. స్థానిక సొసైటీలను నిర్వీర్యం చేసి బడా కాంట్రాక్ట ర్లను తీసుకువచ్చి భారీ విధ్వంసానికి పాల్పడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.ఓ పక్క కర్రెగుట్టలు స్వాధీనం చేసుకొని అడవి మొత్తాన్ని ప్రైవేటు పరం చేశారని ఎద్దేవా చేశారు.గోదావరి నదిని విచ్చిన్నం చేసి డిసిల్టేషన్ పేరుతో గిరిజ నుల సాగుములను ధ్వంసం చేసే ప్రయత్నం విరమించుకోవాలన్నారు.విధ్వంసకర పద్ధతిలో గోదావరి నదిలో డీసిల్టేషన్ నిలుపుదల చేయా లని డిమాండ్ చేశారు. నేషనల్ గ్రీన్ ట్రీబ్యూనల్ ఆదేశాలను గౌరవించాలన్నారు.ములుగు ఏజె న్సీలో డీజిల్టేషన్ విధానం రద్దు చేయకపోతే కలిసివచ్చే పార్టీలు,ప్రజా సంఘాలతో భారీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ ఆందోళనలో కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్,దావుద్,పొదిళ్ల చిట్టిబాబు, సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు మండల నాయకులు చిట్టెం ఆదినారాయణ, కుమ్మరి శీను,తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మణరావు, ఆత్మకూరు పట్టాభి,సాంబం, తదితరులు పాల్గొన్నారు



## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న గ్రామ దీపికలకు మజ్జిగ ప్యాకెట్లు వితరణ..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 29 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తల్లాడలో సమ్మె చేస్తున్న వీవోఏలు (గ్రామ దీపికలు)కు మజ్జిగ ప్యాకెట్లు వితరణ అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, నాగేశ్వరరావు, దారా శ్రీనివాసరావు మాట్లాడుతూ రోహిణి కార్తీ ఎండల్లో సమ్మె చేస్తున్న గ్రామదీపికులకు లయన్స్ క్లబ్ తరపున మజ్జిగ ప్యాకెట్లు ఇచ్చి వారి దాహార్తిని తీర్చినందుకు మా అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం కూడా వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.

## మండెలగూడెంలోధాన్యం కొనుగోలు జాప్యంపై ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం...



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 29 :

వరి ధాన్యం కొనుగోలుజాప్యంపై నిరసిస్తూ స్థానిక బిజెపి,బీఆర్ఎస్, నాయకులు రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. శుక్రవారం మండలంలోని మండల గూడెం ఐకెపి కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రైతు వ్యతిరేకి అయిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందని అన్నారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి రెండు నెలలు గడుస్తున్నా కూడా కొనుగోలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరికి రైతు సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదని ధ్వజమెత్తారు, ప్రభుత్వ యంత్రాంగం వెంటనే ధాన్యం కొనుగోలు జరిపి మిల్లులకు తరలించకపోతే కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పుప్పల వేణు, టీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతల బాలకృష్ణ, పర్ష సత్యనారాయణ, చింతకాయల నరేష్, గాదె సిద్ధంకి సురేష్, బత్తిని సతీష్, పరుశరాములు , పల్లెపు మల్లయ్య, కనకరాజు,బత్తుల మల్లమ్మ, వేణుతదితరులు పాల్గొన్నారు.

## జోగుగూడెం లో నూతనంగా ఏర్పడిన గ్రామ కాంగ్రెస్ కమిటీని అభినందించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 29 వైరా (అక్షరం న్యూస్)

కామేపల్లి మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుజ్జర్లపూడి రాంబాబు నియామకం తర్వాత మొదటిసారిగా మండలంలో ఏర్పాటైన జోగుగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీని శుక్రవారం నాడుఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచన మేరకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ తోటకూరి శివయ్య, ధనియాకుల హనుమంతరావు,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం రవి, ఏఎంసీ డైరెక్టర్ గబ్రు నాయక్ , సరిరాం నాయక్ ల సమక్షంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గ్రామంలో నూతనంగా ఏర్పాటు కాబోతున్న

గ్రామ సంఘ భవనం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా ఇస్లావత్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అజ్మీర భీముడు జరపల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ ధరావత్ సుక్య, జనరల్ సెక్రెటరీ జరపల బన్సీలాల్, కార్యదర్శిగా దారావత్ బద్య మరియు కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్క కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ, ప్రభుత్వ పథకాలను వర్గాలకతీతంగా ప్రతి ఒక్కరికి అందేటట్లుగా కృషి చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీని పటిష్ట స్థితికి తీసుకురావాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యవర్గ సభ్యులు జరపల కుమార్ బానోత్ రాజకుమార్, జరపల నెహ్రూ మాళోత్ కుమార్, జరపల వినాయకుడు భూక్య విజయ్, అజ్మీర సురేష్, కాంగ్రెస్ నాయకులు బొడ్డు లక్ష్మీనారాయణ, సింగం వెంకన్న, సిరిపురపు కోటయ్య పుచ్చకాయల అప్పారావు, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, జరపల లక్ష్మణ్ నాయక్, హట్కర్ శంకర్, జరపల ఫుల్ సింగ్ భూక్య లక్ష్మణ్ మరియు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ చమురు నిత్య
# వసరధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 29 తల్లాడ (అక్షరం న్యూస్)

కేంద్ర ఎన్ డి ఏ బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ తదితర నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా, మే 29న శుక్రవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో తల్లాడ మండలం నరసరావుపేట గ్రామం పెట్రోల్ బంకు దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం తల్లాడ మండల కేంద్రం రైస్ ఇండస్ట్రీ వద్ద తల్లాడ భద్రాచలం రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల నుండి పేద ప్రజల మీద మధ్యతరగతి ప్రజల మీద పెట్రోలు, డీజీలు, గ్యాస్ నిత్యవసర సరుకులు బస్ ఛార్జీలు, రైల్వే చార్జీలు, విమానా చార్జీలు, ఆరోగ్యానికి సంబంధించిన మందులు, కిరాణా, వ్యవసాయ పంటలకు సంబంధించిన ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వంటి ధరలు పెంచీపేదలు మధ్యతరగతి వర్గాల మీద భారాలు మోపటం నరేంద్ర మోడీ దుర్మార్గమైన పరిపాలనకు నిదర్శనమని విమర్శించారు. విశ్వ గురువుగా చెప్పుకుంటూ ప్రజలను పీ ా ం ని ం చ ఁ డ ఁ ం , మానసికంగా వేధించటం ప్రజల జీవితాలలో నరకయాతనగా మార్చటం ఏ మేరకు సమంజసమైనదని ఆయన ప్రశ్నించారు. నరేంద్ర మోడీ బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని కి వచ్చిన తర్వాత స్వదేశీ విదేశీ బడా పెట్టుబడి వర్గాల ప్రయోజనాలకు వారి లాభాల కోసం పాటు పడుతున్నారని, ప్రజలను గాలికి వదిలేసినారని ఆయన విమర్శించారు . ప్రజలు కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేక విధానాల మీద ఉద్యమిస్తుంటే, మతోన్మాదాన్ని, అల్లర్లను రెచ్చగొట్టి ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోకుంటే భవిష్యత్తులో ప్రజల చేత తిరస్కరించబడతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తల్లాడమండల కార్యదర్శి కే వెంకటేశ్వర్లు తల్లాడ మండల సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు టియుసిఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు సిహెచ్ నరేష్ గాంధీ బాలు నరసరావు వెంకటేశ్వర్లు నారాయణ రామకృష్ణ రమణ రాఘవ లాలు ప్రసాద్ బడేతదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాలు శుభ్రం చేయండి..

- వైరా మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 29 వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీలో ఉన్నటువంటి శిధిలా వ్యవస్థలో ఉన్నటువంటి భవనాలు ఖాళీ స్థలంలో ఉన్నటువంటి చెత్తని తీయకపోతే అట్టి ప్లాట్లను గాని ఇంటిని గాని మున్సిపాలిటీ చట్ట ప్రకారం వాటిని మున్సిపాలిటీ స్వాధీన పరచుకోవడం జరుగుతుంది అని మున్సిపల్ అధికారులు తెలియజేశారు. ఎవరైనా ఖాళీ స్థలం యజమానులు అందరూ కూడా మీ యొక్క స్థలాన్ని శుభ్రం చేయించుకోగలరని వారు సూచించారు. ప్రతి వార్డులు కూడా శిథిలావస్తులు ఉన్న బిల్డింగులు కానీ తొలగిస్తామని అలాగే ఖాళీ స్థలాల్లో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించకపోతే మున్సిపల్ చట్ట ప్రకారం ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వార్డ్ కౌన్సిలర్ వేముల శ్రావణి రత్నాకర్, వార్డు ఆఫీసర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

- వైరా సీఐ వెంకటప్రసాద్
- చెట్లను తొలగించిన అధికారులు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 29 వైరా (అక్షరం న్యూస్)

వైరా మండల పరిధిలోని రెబ్బవరం, గొల్లపూడి గ్రామాల మధ్య మధిర జగ్గయ్యపేట వెళ్లే ప్రధాన రహదారిపై ఇటీవల అగ్నికి కాలిపోయిన చెట్లను మండల అధికారుల సమక్షంలో తొలగింపు కార్యక్రమం చేపట్టారు ఇటీవల గత నాలుగు రోజుల క్రితం గొల్లపూడి గ్రామ సమీపంలో జామాయిల్ తోట పక్కన పంట పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఆ ప్రాంతంలోని జామాయిల్ ప్రధాన రహదారి పక్కన ఉన్న భారీ వృక్షాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. గురువారం ఉదయం కాలిపోయిన చెట్టు ప్రధాన రహదారిపై పడిపోవడంతో అదే సమయంలో కారులో వెళుతున్న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాస్ రావు కుటుంబ సభ్యులు కారుపై చెట్టు పడిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. దీంతో ప్రధాన రహదారిపై ప్రమాదాలను నివారించేందుకు కాలిపోయిన చెట్లను తొలగించేందుకు ప్రణాళిక సిద్ధం చేసి చెట్లను తొలగింపు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ వెంకటప్రసాద్ మాట్లాడుతూ పంట పొలాలలో రైతులు వ్యర్థాలకు నిప్పు పెట్టటం వలన చుట్టుపక్కల ప్రాంతాలలో తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామారావు తాసిల్దార్ సురేష్ ఎంపీడీవో సక్రియ నాయక్, వ్యవసాయ శాఖ ఏడి కరుణశ్రీ, ఫారెస్ట్ అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



## బాలపేట గ్రామంలో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ ...



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 29 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం బాలపేట గ్రామంలో ఆ గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చిట్టెం నరసింహారావు రమాదేవి దంపతుల కుమారుడు చిట్టెం ఉమా మహేశ్వరరావు పెళ్లిరోజు పురస్కరించుకొని గ్రామంలో ఈజీఎస్ కూలీలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ కోసూరి ధనలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ ధనలక్ష్మి మాట్లాడుతూ ఈ వేసవికాలం దృష్ట్యా, ఎండలు అధికమవడంతో కూలీల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని తలపెట్టిన మహేశ్వరరావు నిజంగా అభినందనీయడని. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్నలను పొందు కోవాలని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఆ గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కోసూరి వెంకట నరసింహారావు, బిఆర్ఎస్ నాయకులు చిట్టెం నరసింహారావు, మజ్జిగ వితరణ దాత చిట్టెం ఉమామహేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ పూర్ణకంటి వెంకటేశ్వరరావు,వార్డు మెంబర్ లు గొడ్ల వెంకటేశ్వర్లు, పులి నిర్మల,ఆ పార్టీ సీనియర్ నాయకులు నంద్యాల పుల్లయ్య, యువజన నాయకులు పడాల శ్రీనివాసరావు, తాటి నాగరాజు, నరసింహారావు, రమేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ ( తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.....

- విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం.....
- బాధ్యతలకు నిలబడతాం, హక్కుల కోసం పోరాడుతాం.....
- జూన్ 2 న పిఆర్ సి ప్రకటన చేయాలి....టి పి టి ఎఫ్.




కోదాడ మే 29(అక్షరం న్యూస్ ):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 న పి ఆర్ సి ప్రకటించాలి, ఉపాధ్యాయ, ఉద్యోగుల, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని టిపిటిఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రాపర్తి రామ నరసయ్య రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బిక్షం ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నాడు కోదాడ పట్టణంలో పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 13వ టి పి టి ఎఫ్ "ఆవిర్భావ దినోత్సవ" వేడుకలు, జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. ఉద్యోగుల హెల్త్ కార్డుల పూర్తి మార్గదర్శకాలను విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులను డీఏలను వెంటనే క్లియర్ చేయాలని, ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారము సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టిపిటిఎఫ్ నిరంతరం ఐక్యంగా పోరాటాలను నిర్వహిస్తుందని, బాధ్యతలకు నిలబడుతూ హక్కుల కోసం ముందుండి పోరాడుతుందని తెలిపారు. సూర్యాపేట జిల్లా టిపిటిఎఫ్ ఉపాధ్యక్షులు బడుగుల సైదులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సభ్యులు ముత్తవరపు రామారావు డివిన్. స్వామి పి. కోటయ్య నేటి విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు టి పి టి ఎఫ్ నిర్వహించవలసిన కీలక పాత్ర గురించి మాట్లాడినారు. టిపిటిఎఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు ఏ. హనుమంతరావు కే. శ్రీనివాసరావు కైలాసం వెంకటేశ్వర్లు సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మార్స్ ప్రి స్కూల్ ను ప్రారంభించిన గుండాల కృష్ణ....



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 29( అక్షరం న్యూస్)

ఖమ్మం స్థానిక డి ఆర్ డీ ఏ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మార్స్ ప్రి స్కూల్ ను ఎస్.బి. ఐ.టి., ఆర్జే సి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ శు క్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిటెక్

పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన విద్య ను అందించేందుకు మంచి ఆలోచనతో పాఠశాల ను ప్రారంభించటం అభినందనీయం అన్నారు. పాఠశాల భవిష్యత్ లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మౌనిక,కరస్పాండెంట్ శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు శీలం శెట్టి వీరభద్రం,జక్కుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థుల ఆదర్శ నిర్ణయం

- రక్త,నేత్ర, అవయవ శరీర దానాలకు మేము సిద్ధం.
- డోమినిక్స్ స్కూల్ 2005- 2006 బ్యాచ్ విద్యార్థుల ప్రతిజ్ఞ.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 29/
అక్షరం న్యూస్ -:

20 ఏళ్ళ కిందట ఒకే గదిలో కూర్చొని పాఠాలు విన్న విద్యార్థులందరు ఒక్కటయ్యారు. తమ చిన్ననాటి తీపి గురుతులు నెమరేసుకున్నారు. తమకు పాఠాలతో పాటు, విలువలు, సమాజం పట్ల అవగాహన నేర్పి తాము జీవితంలో చక్కగా స్థిరపడడానికి దోహదం చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. అంతే కాదు సామాజిక స్ఫూర్తితో విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. ఉపాధ్యాయుడు సి. బాబ్జి సూచన మేరకు తాము, తమ కుటుంబంలో అకాల మరణం చెందినట్లయితే తమ దేహాలు చెత్తలో కలవకుండా తమ అవయవాలు, నేత్రాలు, శరీరాలు దానం చేస్తామని, నిరంతరం రక్తదానం చేస్తామని ప్రతినబూని చాలా మందికి ఆదర్శంగా నిలిచారు. 2005-06 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం మందమర్రి, పాత బస్టాండులోని తమ పూర్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామ్ వేణు, ఉపాధ్యాయులు తేళ్ల విజయ్ కుమార్, బాబ్జి, అంజద్, రాజేందర్, హకీమ్ లను ఘనంగా సన్మానించారు. 20 సంవత్సరాల అనంతరం ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో చదివిన రోజుల్లో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహబంధాలు జీవితాంతం నిలిచిపోతాయని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవాలని నిర్ణయించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆటాపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# సిరిసిల్ల జిల్లాకు అరుదైన గౌరవం

- ప్రతిష్టాత్మక 'ఎన్టీఆర్ స్మారక పురస్కారం' గెలుచుకున్న మాసం సతీష్!



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -29(అక్షరం న్యూస్ )

సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మాసం సతీష్ మరో అద్భుత ఘనతను సాధించారు. కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన చిత్రానికి ఆయన అందించిన విజువల్స్ కి గాను, 'కే-రాంప్ ' చిత్రానికి 2025 సంవత్సరానికి ప్రతిష్టాత్మక 'కళావేదిక నందమూరి తారక రామారావు స్మారక అవార్డు' లభించింది.

గత 60 సంవత్సరాలుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పురస్కారాన్ని, నందమూరి కుటుంబ సభ్యుల సమక్షంలో జిల్లాకు చెందిన సతీష్ అందుకోవడం మనకందరికీ ఎంతో గర్వకారణం.అని పలువురు అభినందనలు తెలిపారు ఆయన భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు .

# చలో కొత్తగూడెం మహాధర్నా ను జయప్రదం చేయండి...

- లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 29 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని మల్సూర్ తండా గ్రామంలో తల్లాడ మండల అధ్యక్షులు. భూక్య రవి నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం అధ్యక్షులుడగోర్ బంజారా జాతీయ రత్న అవార్డు గ్రహీత నాయక్ ధర్మసోత్ దశరధ్ నాయక్. పాల్గొని ఈ సందర్భంగా దశరథ నాయక్ మాట్లాడుతూ. ఛలో కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట - మహా ధర్నా తేది 02 జూన్ 2026న జరిగే ఈ ధర్నాను మన జిల్లాలో వున్న ప్రజలందరూ హాజరై, జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. సింగరేణి నిధులతో జిల్లాలో ఉన్న గ్రామాల అభివృద్ధి కొరకు.ఏజెన్సీ ప్రాంతంలోని సింగరేణి సంస్థలో 1997 సమతా జడ్జిమెంట్ ఓ 1996 పిసా యాక్ట్ ప్రకారం గిరిజనులకు ఉద్యోగాలలో 100% రిజర్వేషన్ అమలుచేయాలి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సింగరేణి సంస్థ ద్వారా అండర్ గ్రౌండ్ మైన్స్/ ఓపెన్ కాస్ట్ మైన్స్ వస్తే మాకు నిరుద్యోగ సమస్యలు పోతాయని, స్థానికంగా అందరికీ ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశపడినప్పటికీ, వారికి నిరాశే ఎదురైంది. కానీ, కాంట్రాక్టర్లు ఇతర రాష్ట్రాల నుండి కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించు కుంటున్నారు. దీనితో స్థానికులు నష్టపోతున్నారు, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్థానికులతో భర్తీ చేయాలని డిమాండ్- ఎల్ హెచ్ పిఎస్

ఖమ్మం అధ్యక్షులు దశరథ్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి సంస్థకు డిమాండ్ చేశారు.

ఏజెన్సీ మైదాన ప్రాంతంలో వున్న సింగరేణి అండర్ గ్రౌండ్ మైన్స్/ఓపెన్ కాస్ట్ మైన్స్ కాంట్రాక్ట్ దక్కించుకున్న కంపెనీలో 1997 సమతా జడ్జిమెంట్ ప్రకారం గిరిజనులకు 100% కాంట్రాక్ట్ ఉద్యోగులను భర్తీ చేయాలి.

సింగరేణిలో అండర్ గ్రౌండ్ మైన్స్/ఓపెన్ కాస్ట్ మైన్స్ లలో సెక్యూరిటీ గార్డుల కాంట్రాక్ట్ దక్కించుకున్న "గిరిజనేతరుల" సెక్యూరిటీ ఏజెన్సీ వారి లైసెన్స్ భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్ (1/70 యాక్ట్) 1996 పిసా యాక్ట్ ప్రకారం వర్తించదు, అట్టి సెక్యూరిటీ ఏజెన్సీ యొక్క లైసెన్స్ రద్దు పరచాలి, ఇట్టి లైసెన్స్ ను గిరిజనులకు మాత్రమే కేటాయించాలి.

ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ బాంబ్ బ్లాస్ట్ ల వలన ఇల్లులు పగుళ్ళు వచ్చి కూలిపోయే ప్రమాదం ఉన్నది. పర్యావరణం కాలుష్యం అవడం వలన అక్కడ నివసించే ప్రజలు అనారోగ్యానికి గురి అయి ఆసుపత్రుల పాలు అవుతున్నారు. తక్షణమే

ఓసీ బాంబ్ బ్లాస్ట్ లను నిలిపివేసి యంత్రాలతో బొగ్గు తవ్వకాలు చేయాలి.

సింగరేణి ఓపెన్ క్యాస్ట్ బ్లాసింగ్ ల వలన ఇండ్లు పగుళ్ళు వచ్చి కూలిపోయే ప్రమాదం ఉండటం, దుమ్ము ధూళి పొల్యూషన్, చుట్టుప్రక్కల చెరువులు ఎండిపోవడం, వ్యవసాయ భూములు బీడు భూములుగా మారడం, రైతులు జీవనోపాధి కోల్పోవడం, పశువులకు నీళ్ళు పశు గ్రాసం దొరకక పోవడం మొదలైన నష్టాలు జరుగుతున్నాయి. ఓసీ లను నిలివేసి భూగర్భ గనులకు ప్రాధాన్యత ఇవ్వాలి.

మన జిల్లాలో వున్న సింగరేణి ఉత్పత్తిలో 43% ఏజెన్సీ ఏరియా గనులనుంచే లభిస్తోంది, తదనుగుణంగా సీఎస్ ఆర్ (కార్పోరేట్ సోషల్ రేస్పాన్సిబిలిటీ) పాలసీ కింద సంస్థ లాభాల వాటా నుండి 43% గిరిజన గ్రామాల అభివృద్ధికి కేటాయించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుగులోది కృష్ణా నాయక్, తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్, కల్లూరు మండల అధ్యక్షులు బానోత్ నందు నాయక్, తావు నాయక్, శీను నాయక్, మురళి నాయక్, వీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి ..

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి..
- ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి..
- డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి..
- రాజకీయ పార్టీలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలి..
- ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 29( అక్షరం న్యూస్)

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అంశంపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఇప్పటివరకు చేపట్టిన మ్యాపింగ్ వివరాలను మండలాల వారీగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నా రన్నారు. ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఆన్‌లైన్ సేవల ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.

ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని, 1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి బీఎల్‌వో వద్ద ఎన్యుమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.

ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు.

అంతకుముందు శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ - 2026 ప్రక్రియ నిర్వహణ, శిక్షణ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయక ఎన్నికల నమోదు అధికారులు, బిఎల్ఓలు, సూపర్‌వైజర్‌లతో సహా ఎన్నికల అధికారులకు శిక్షణా కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్డీసీ రాజేశ్వరీ, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాజు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, అన్సరీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

- మెప్మా ఆధ్వర్యంలో రుణాల పంపిణీ కార్యక్రమం



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/మే29/ అక్షరం న్యూస్:
ప్రభుత్వ పథకాలను సద్వినియో గం చేసుకొని మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని,మెప్మా పిడి శ్రీధర్ రెడ్డి అన్నా రు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజు ల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎల్లా రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆ ధ్వర్యంలో మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాం త్ అధ్యక్షతన, మహిళలకు రుణాల పంపి ణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంద ర్భంగామెప్మా పీడీ శ్రీధర్ రెడ్డిమాట్లాడుతూ మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తు న్న రుణాలు, సంక్షేమ పథకాలు, వాటిని ఎ లా సద్వినియోగం చేసుకోవాలనే అంశాల పై మహిళలకువివరించారు.మహిళలు స్వ యం ఉపాధి అవకాశాలనుసద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించా రు.ఈ సందర్భంగా అర్హులైన మహిళా సం ఘాలకు రుణాల మంజూరుపత్రాలను అం దజేశారు.ప్రభుత్వసంక్షేమ కార్యక్రమాలను ప్రజలకుచేరవేయడంలో మెప్మా కీలక పాత్ర పోషిస్తోందని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీఎంసీ రవిశంకర్, మున్సి పల్ కమిషనర్ జగ్జీవన్, పీఎంసీ, మున్సిప ల్ వైస్ చైర్ పర్సన్ మత్తమాల భాగ్యవతి, మెప్మాఅధికారులు,ఆర్పీలు,మహిళా సం ఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలి

- బిఆర్ఎస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/29/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు ఎల్లారెడ్డి పట్టణ బిఆర్ ఎ స్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఆదిమూలం స తీష్ కుమార్ తెలిపారు.శుక్రవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఫామ్ వద్ద విలే కరుల సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 శనివారం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ వి స్తృత స్థాయి సమావేశం ఎల్లారెడ్డి మాజీ ఎ మ్మెల్యే జాజాల సురేందర్ అధ్యక్షతన పట్ట ణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫం క్ష న్ హాల్ లో ఉదయం 10:30కునిర్వహిస్తు న్నారని ఈ సమావేశంలో ముఖ్య అతిథు లుగా ఉమ్మడినిజామాబాద్ జిల్లాల మాజీ ఎమ్మెల్యేలు, రాజ్య సభ సభ్యులు సురేష్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షుడు దఫే దార్ రాజు హాజరుకానున్నారనితెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన బిఆ ర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సం ఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షుడు ఏగుల న ర్సింలు, శ్రవణ్ కుమార్(రాజు) మాజీముని సిపల్ కౌన్సిలర్ ఎరుకల సాయిలు, పాల్దే నారాయణ చర్ల దేవదాస్, మహేందర్ తది తరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేస్తాం మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట /అక్షరం న్యూస్ : మే 29 :
ఆలేరు వ్యవసాయం మార్కెట్ పరిధిలో ఏపిఓ, పిఎసిఎస్, మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలునీ ధాన్యం కొనుగోలుని మరింత వేగవంతం చేస్తామని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నరూ.మార్కెట్ సెక్రటరీ పద్మజ, డైరెక్టర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఆలేరు తుర్కపల్లి రాజాపేట యాదగిరిగుట్ట మోటకొండూరు మండలాల పరిధిలో 69 కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు జరుగుతుందని అన్నారు. సెంటర్లలో డాడీ క్లీనర్, వేయింగ్, మాచర్ల మిషన్లు, టార్ పాలింగులకి ఎక్కడ లోటు లేకుండా చూస్తున్నామని అన్నారు. కొన్నిచోట్ల యంత్ర పరికరాలు మొరాయించినప్పటికీ , మరమ్మతులు చేపడుతున్నామని , రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తున్నామని అన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని దీనికి మార్కెట్ కమిటీ నుండి పూర్తి సహకారం అందిస్తామని డైరెక్టర్లు ముక్తకంఠంతో తెలియజేశారు. ఇప్పటివరకు 421 మంది రైతులు మార్కెట్కు ధాన్యం తీసుకువచ్చారని, 408 మంది రైతుల వద్ద ధాన్యం కొలుగోలు చేశామన్నారు. మొత్తం 26, 618,80 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం జరిగిందన్నారు. మార్కెట్ వచ్చే చివరి ధాన్యం వరకు కొనుగోలు చేస్తామన్నారు. గత సమావేశంలో తీర్మానించిన పనుల యొక్క పురోగతి గురించి, జమా ఖర్చుల గురించి చర్చించి, ఇతర అభివృద్ధి పనుల గురించి చర్చించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ సహాయ అధికారులు దివ్య, డైరెక్టర్లు, ఎగిడీ యాదగిరి, సిలువేరు యాదగిరి, చిలుకు కిష్టయ్య,విఠల్ నాయక్, అట్టి నాయక్, నజీరుద్దీన్ ,జహంగీర్ , ఏ సి రెడ్డి , మంజుల మహేందర్ రెడ్డి, మార్కెట్ సూపర్వైజర్ శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు...

# జ్ఞాపకాలను తట్టిలేపుతున్న నిజాం వారస త్వ చిహ్నం

- రాయిపల్లి శివారులో బయల్పడిన పురా తన డ్యాంను పరిశీలించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ :మనూర్ /మే 28/అక్షరం న్యూస్ :మనూర్ మండ ల పరిధిలోని రాయిపల్లి గ్రామ శివారులో సింగూర్ ప్రాజెక్టు మరమ్మత్తు పనుల నేప థ్యంలో నీటిని దిగువకు విడుదల చేయ డంతో,నిజాం పాలన కాలంలో నిర్మించిన ఒక అరుదైన పురాతన డ్యాం (ఆనకట్ట) పైకి తేలింది. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ ప ట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారం రాయిపల్లి గ్రా మ శివారులోని సదరు పురాతన డ్యాం ప్రాంతాన్ని స్వయంగా సందర్శించి, పరిశీ లించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డ్యాం నిర్మాణ శైలిని, దాని ప్రస్తుత స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరంఅక్కడి రైతులు,స్థానిక ప్రజలతోసమావేశమై డ్యాం కు సంబంధించిన చారిత్రక, సాంకేతిక అం శాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ పాత డ్యాం ఆధారంగా నిలిచే నీటి నిల్వ సామ ర్థ్యం, స్థానిక వ్యవసాయానికి జరిగే మేలు తదితర వివరాలను రైతులను అడిగి తెలు సుకున్నారు.ఈ పురాతన డ్యాం నిర్మాణా న్ని బేస్ (ఆధారం) చేసుకుని, ఇక్కడ సరి కొత్త సాంకేతికతతో కూడిన నూతన డ్యా మ్ లేదా అత్యాధునిక "రబ్బర్ డ్యాం" ని ర్మాణం చేపడితే ఎలా ఉంటుందనే ఆలోచ నను ఎమ్మెల్యే వ్యక్తపరిచారు. దీనిపై ఆ యన నీటిపారుదల శాఖ ( ఇరిగేషన్ డిపా ర్ట్మెంట్) ఉన్నతాధికారులతో తక్షణమే ఫోన్ లో మాట్లాడారు. ఇక్కడ లభ్యమైన పురా తన డ్యాం విశేషాలను, దాని భౌగోళిక ప్రా ధాన్యతను అధికారులకు వివరించారు.ఈ ప్రాంతంలో కొత్త డ్యాం లేదా రబ్బర్ డ్యాం నిర్మాణానికి ఉన్న సాధ్య ఆ సాధ్యాలపై సమగ్ర సాంకేతిక సర్వే నిర్వహించి, నివేదిక అందించాలని అధికారులనుఆదేశించా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.నిజాం కాలం నా టి ఈ పురాతన డ్యాం బయటపడటం ఈ ప్రాంత రైతులకు ఒక మంచి పరిణామం. ఈపాతనిర్మాణాన్నిఉపయోగించుకుంటూ ఇక్కడ నూతన డ్యామ్ లేదా రబ్బర్ డ్యాం నిర్మిస్తే, చుట్టుపక్కల వందలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా భూగర్భ జలాలు భారీగా పెరుగుతాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్ర తినిధులు, ముఖ్య నాయకులు, నీటిపారు దలశాఖస్థానిక సిబ్బందిరాయిపల్లిగ్రామ రై తులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాజ్ పూర్ లో గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు టోపీలు అందజేసిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట /అక్షరం న్యూస్ : మే 29 :
వేసవి కాలం దృష్ట్యా ఎండలో ఎంతో ఇబ్బంది పడుతున్న గ్రామ ఉపాధి హామీ కూలీలు పనిచేసే సమయం లో టోపీలు దరిస్తే ఎండ ప్రభావం నుండి కొంత తట్టుకోగలరని గ్రామ సర్పంచ్ "ర్యాకల సంతోష శ్రీనివాస్" సూచించడం జరిగింది... అందుకు గాను ఈ రోజు వారి స్వంత ఖర్చులతో దాదాపు 100 మంది ఉపాధి కూలీలకు టోపీలు అందించడం జరిగింది....ఈ కార్యక్రమం లో ఏం.పి.డి.ఓ. దినకర్ , శ్యామ్ సుందర్ రెడ్డి ,సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్ ,పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

## పెండింగ్ లో ఉన్న మదర్ డైరీ బిల్లులు వెంటనే విడుదల చేయాలి..

- రాజపేట చిల్లింగ్ సెంటర్ ముట్టడి, గేటుకు తాళం వేసి రైతుల నిరసన.



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట /అక్షరం న్యూస్ : మే 29 :
మదర్ డైరీ యాజమాన్యం పెండింగ్ బిల్లులు విడుదల చేశామని గొప్పలు చెప్పుకుందే తప్ప, క్షేత్రస్థాయిలో రైతులకు ఒక్క రూపాయి కూడా అందలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం రోజు రాజపేట మదర్ డైరీ చిల్లింగ్ సెంటర్ వద్ద రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పాడి రైతులు చిల్లింగ్ సెంటర్ ప్రధాన గేటుకు తాళం వేసి, యాజమాన్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.7 బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలి ఇంకా రావాల్సిన 7 బిల్లులను వెంటనే విడుదల చేయాలి. వాటిని మిత్తితో సహా చెల్లించాలి నెలల తరబడి బిల్లులు ఆపేసి రైతులను ఇబ్బంది పెట్టినందుకు గాను, ఆ బకాయిలను వడ్డీతో సహా చెల్లించాల్సిందే. అని డిమాండ్ చేశారు.ప్రకటనలకే పరిమితం కాకూడదు బిల్లులు ఇచ్చేశామని పేపర్లలో, ప్రచారాల్లో గొప్పలు చెప్పుకోవడం ఆపి, రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలి. "రాత్రి పగలు కష్టపడి, అప్పులు తెచ్చి పశువులను పోషిస్తూ డైరీకి పాలు పోస్తుంటే... బిల్లులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. అధికారులు పేపర్లలో బిల్లులు ఇచ్చేసామని ప్రకటనలు ఇస్తున్నారు, కానీ మా చేతుల్లో రూపాయి లేదు. అప్పులకు వడ్డీలు కట్టలేక మేం చస్తుంటే, మా డబ్బులు ఆపుకుని మదర్ డైరీ తమాషా చూస్తోంది. 7 బిల్లుల డబ్బులు వడ్డీతో సహా ఇచ్చేంత వరకు మా పోరాటం ఆగదు."అధికారులు స్పందించి తక్షణమే తమ బకాయిలు చెల్లించకపోతే, రాబోయే రోజుల్లో ఈ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని, డైరీ పరిధిలోని మిగతా గ్రామాల్లోని రైతులను కూడా ఏకం చేసి పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని పాముకుంట గ్రామ పాడి రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాడి రైతులు పాల్గొన్నారు...

## హజ్, ఏకేశ్వరవాదం, మానవ సమానత్వాన్ని చాటి చెబుతుంది...

- షేఖ్ అబ్దుల్ బాసిత్.



సృష్టికి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడేనని విశ్వ వ్యాప్తంగా ఉన్న మానవులంతా
కులము, మతము, వర్ణం, వర్గం ప్రాంతం బేధభావాలు లేకుండా మీరంతా ఒక్కటేనని హాజ్ చాటి చెబుతుంది అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు.పవిత్ర శుక్రవారం సందర్భంగా, చుంచు పల్లి మండలం, రుద్రంపూర్ గ్రామపంచాయతీ లోని మస్జిద్ ఎ ఖుబా లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులంతా సమానమే అని చాటి చెప్పి, ధనం హోదా, అందలం, అధికార అహంకారం వదిలి, మంచి మానవతా విలువలు కలిగి, సహనం, ప్రేమ , త్యాగ గుణాలు పెంపోదించి సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా చేయాడానికి ఇస్లాం లో హజ్ యాత్ర తప్పని సరి చేయడం జరిగింది అని అన్నారు.
హజ్ యాత్ర ముగించుకొని తిరిగి వచ్చాకా, హాజీలు తమ చుట్టూ ఉన్న అసమానతలను దూరం చేస్తూ, సమాజం లో మంచిని పెంచి, చెడును నిర్మూలించి, దైవ భీతి ఆధార సత్ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మసీదు ఇమామ్ మౌలానా మజ్హార్, సోను బాయ్, మదార్ సాహెబ్, తాజుద్దీన్, రఫీ , షబ్బీర్ హుస్సేన్, ఉమర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



రాజన్న సిరిసిల్ల / ఇల్లంతకుంట /మే 29/ అక్షరం న్యూస్ :-
గ్రామాభివృద్ధిలో భాగంగా పత్తికుంటపల్లె గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ జుట్టు శేఖర్ శుక్రవారం ప్రారంభించారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో రూ.5 లక్షల అంచనా వ్యయంతో 120 మీటర్ల పొడవులో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. గ్రామంలోని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంజీవ్, ఉప సర్పంచ్ మనోహర్ రెడ్డి, ఏఈ రాజేష్, గ్రామ కార్యదర్శి సాయి సుధ, వార్డు సభ్యులు భారతి, పూజ, రాజమణి, రవి, భాస్కర్, చింతాలపల్లి చిన్న శ్రీనివాస్ రెడ్డి, వెంకట్, రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ ఆశ్రమానికి సామాగ్రి అందచేత



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -29(అక్షరం న్యూస్ )
స్ట్రీట్ కాస్ హైదరాబాద్ యూత్ అసెంబ్లీ సభ్యులు కరెడ్ల సుగంధం రెడ్డి ఆధ్వర్యంలో గూడెం గ్రామంలోని అన్నపూర్ణ ఓల్డ్ ఏజ్ హోమ్ కు సేవా కార్యక్రమాలలో భాగంగా అవసరమైన సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా 50 గ్లాసులు, 50 ప్లేట్లు, 1 టేబుల్, 15 కుర్చీలు వృద్ధాశ్రమానికి విరాళంగా అందించారు. ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు వృద్ధాశ్రమ నిర్వాహకులు అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



రాజన్న సిరిసిల్ల /ఇల్లంతకుంట /మే 29/ అక్షరం న్యూస్ :-

ఇల్లంతకుంట మండలంలోని చిక్కుడుపల్లి, పెద్దలింగాపూర్, దాచారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ విధానం, తూకం ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం వర్షానికి తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు ప్రక్రియ వేగంగా పూర్తి చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా కేంద్రాల్లో పనిచేస్తున్న ఐకేపీ సిబ్బంది రైతులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, తేమ శాతం పేరుతో అనవసర ఇబ్బందులు కలిగించవద్దని తెలిపారు. రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని అదనపు వారు సూచించారు.

## మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన దీక్ష



రాజన్న సిరిసిల్ల /ఇల్లంతకుంట /మే 29/అక్షరం న్యూస్ :-

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో వీఓఏలు చేపట్టిన నిరసన దీక్షలు 11వ రోజుకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా వీఓఏలు మండల కేంద్రంలో మోకాళ్లపై నిలబడి వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. తమ న్యాయమైన కోర్కెలు నెరవేరే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు గౌడుగు భాగ్యలక్ష్మి, కార్యదర్శి బంగారి అంజలి, కోశాధికారి మహంకాళి ఉమారాణి, మండలపరిధిలోని వీఓఏలు పాల్గొన్నారు.

## కొనుగోళ్లలో ధాన్యం కటింగ్ చేయొద్దు...

- **జూన్ 2 నాటికి జిల్లాలోని ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి.**



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.

పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / మే 29 / అక్షరం న్యూస్ -:

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా రైతుల ధాన్యంలో ఎలాంటి కోతలు కటింగ్‌లు విధించవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో వరి ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. రైతుల నుంచి కొనుగోలు చేసే ధాన్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకత పాటించాలని సూచించారు. ఎవరైనా రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా, రైతులకు అన్యాయం చేసినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన ధాన్యాన్ని మాత్రమే రైస్ మిల్లులకు తరలించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుల ధాన్యంలో కటింగ్‌లు విధించవద్దని స్పష్టం చేశారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన 100 శాతం ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2 నాటికి జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేసి కేంద్రాలను మూసివేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ కాళిందిని, డీసీఓ శ్రీమాల, ఏపీఎంలు, ఏపీఓలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### అశ్వారావుపేటలో కేమిలాయిడ్స్ ఫ్యాక్టరీ

# ఎదురుగా 100 పడకల ఆసుపత్రి.. ప్రజారోగ్యంపై చర్చ

- **ఫ్యాక్టరీ పరిసరాల్లో దుర్వాసన ఆరోపణలు.. పర్యావరణంపై స్థానికుల ఆందోళన.**

భద్రాద్రి కొత్తగూడెం/

అశ్వారావుపేట / మే 29 / అక్షరం న్యూస్ -: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట లో కొన్నేళ్లుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కేమిలాయిడ్స్ ఫ్యాక్టరీ ఎదురుగా ప్రభుత్వ ఆసుపత్రి కొనసాగుతోంది. అదే ప్రాంతంలో ప్రస్తుతం 100 పడకల నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనం నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ ప్రాంతం పరిశ్రమ మరియు ప్రజా ఆరోగ్య కేంద్రం రెండింటికీ కీలక ప్రాంతంగా మారుతోంది.

### ఫ్యాక్టరీ ఎదురుగా ఆసుపత్రి ఏర్పాటు...

కేమిలాయిడ్స్ ఫ్యాక్టరీ ఉన్న ప్రాంతానికి ఎదురుగా ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయబడింది. స్థానిక అవసరాలు మరియు వైద్య సేవల విస్తరణ దృష్ట్యా ఈ ప్రాంతాన్ని ఆసుపత్రి కోసం ఎంపిక చేసినట్లు సమాచారం. ప్రస్తుతం 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతుండటంతో భవిష్యత్తులో ఇది ప్రధాన వైద్య కేంద్రంగా మారే అవకాశం ఉంది.

### దుర్వాసనపై స్థానికుల ఆందోళనలు కొనసాగుతున్నాయి..

ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో అప్పుడప్పుడు దుర్వాసన వస్తోందని స్థానికులు చెబుతున్నట్లు సమాచారం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ అంశంపై గ్రామస్థాయిలో చర్చ కొనసాగుతోందని వారు పేర్కొంటున్నారు. కొన్ని వాతావరణ పరిస్థితుల్లో ఈ ప్రభావం ఎక్కువగా అనిపిస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అయితే దీనిపై అధికారిక పరిశీలన అవసరమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




### 100 పడకల ఆసుపత్రితో పెరగనున్న రోగుల రద్దీ.

కొత్తగా నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి పూర్తయిన తర్వాత ఈ ప్రాంతానికి రోజుకు పెద్ద సంఖ్యలో రోగులు, వారి సహాయకులు మరియు వైద్య సిబ్బంది రానున్నారు. దీంతో ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో రద్దీ గణనీయంగా పెరగనుంది. ఈ నేపథ్యంలో పారిశుద్ధ్యం మరియు పర్యావరణ నిర్వహణపై మరింత దృష్టి అవసరమని స్థానికులు భావిస్తున్నారు.

### పర్యావరణం, ప్రజారోగ్యంపై చర్చ..

ఫ్యాక్టరీ సమీపంలో ఆసుపత్రి ఉండటం వల్ల గాలి నాణ్యత, పర్యావరణ భద్రతపై స్థానికుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రజారోగ్య కేంద్రం పక్కనే ఫ్యాక్టరీ ఉండటం వల్ల దీని ప్రభావం ఎలా ఉంటుందనే అంశంపై గ్రామస్థాయిలో చర్చ జరుగుతోంది.

### నిపుణుల సూచనలు..

ఫ్యాక్టరీల సమీపంలో ఆసుపత్రులు వంటి సున్నితమైన కేంద్రాలు ఉన్నప్పుడు గాలి మరియు నీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ అవసరమని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు. కాలుష్య నియంత్రణ ప్రమాణాలు కఠినంగా అమలు చేయాలని వారు అభిప్రాయపడుతున్నారు.

### అధికారుల సమగ్ర దృష్టి అవసరమని స్థానికుల విజ్ఞప్తి.

ప్రజారోగ్యానికి సంబంధించిన సున్నితమైన అంశం కావడంతో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, వైద్య ఆరోగ్య శాఖ మరియు ఇతర సంబంధిత విభాగాలు ఈ విషయంపై సమగ్రంగా పరిశీలనలు జరిపి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. కొత్త ఆసుపత్రి ప్రారంభానికి ముందే అవసరమైన అంచనాలు పూర్తి చేయాలని కూడా వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కార్మికుల సమస్యలపై మైన్స్ కమిటీ యాజమాన్యంతో చర్చించిన ఎఐటీయూసీ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మే 29/ అక్షరం న్యూస్ -:

కొత్తగూడెం ఏరియా పీవీకే-5 ఇంక్లైన్‌లో శుక్రవారం ఉదయం నిర్వహించిన మైన్స్ కమిటీ సమావేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, గని పరిసరాల్లో ఉన్న మౌలిక సదుపాయాల లోపాలు, భద్రతా అంశాలు మరియు కార్మిక సంక్షేమానికి సంబంధించిన విషయాలపై గుర్తింపు సంఘం ఎఐటీయూసీ నాయకులు యాజమాన్యంతో సవివరంగా చర్చించారు. ఈ సమావేశానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటీయూసీ పిట్ కార్యదర్శి భూక్యా రమేష్ నాయకత్వం వహించారు. సమావేశంలో ఎఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గనుల్లో ప్రతిరోజూ ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు తగిన సంక్షేమ సదుపాయాలు, పరిశుభ్రమైన వాతావరణం, భద్రతా ప్రమాణాలు మరియు మౌలిక సదుపాయాలు కల్పించడం యాజమాన్య బాధ్యత అని స్పష్టం చేశారు. కార్మికుడు ఆరోగ్యంగా, మానసికంగా ప్రశాంతంగా ఉంటేనే గైర్హాజరు కాకుండా విధులకు హాజరవుతూ సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునేలా కష్టపడతాడని తెలిపారు. ప్రత్యేకంగా గని పరిసరాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మైన్స్ కమిటీ సభ్యులు, గని మేనేజర్‌తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. మాన్‌వేకు వచ్చే దారిలో వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని గుర్తించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే డ్రైనేజీ మరియు నీటి మళ్లింపు చర్యలు చేపట్టాలని యాజమాన్యాన్ని కోరారు. అలాగే స్నానాల గదులు, కార్మికులు ఉపయోగించే సాధారణ ప్రదేశాల్లో ప్రతిరోజూ శుభ్రత నిర్వహించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రత లోపిస్తే కార్మికుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, అలాంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని ఎఐటీయూసీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి కార్మికుడికి అండగా నిలిచి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు. గనుల్లో పనిచేసే ప్రతి కార్మికుడి సంక్షేమం, భద్రత, ఆరోగ్యం విషయంలో యాజమాన్యం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో గని మేనేజర్ శ్యాంప్రసాద్, ఎస్ఓ అనిల్ సాగర్, ఎల్‌హెచ్‌డీ మరియు కామన్ సెక్షన్ ఇంచార్జి శ్రవణ్, యాక్టింగ్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేష్, ఎఐటీయూసీ పిట్ కార్యదర్శి భూక్యా రమేష్, మైన్స్ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, సందీప్, సుమన్, సురేందర్ రెడ్డి, దేవుసింగ్, కె. రాంచందర్, శశివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివోఏ దీక్ష కు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే - 29(అక్షరం న్యూస్ )

తెలంగాణ ఐకేపీ వి ఒ ఏ జాయింట్ కమిటీ యాక్షన్ కమిటీ సెర్ప్ ముస్తాబాద్ మండల కేంద్రంలో తమ న్యాయ పరమైన డిమాండ్ లు నెరవేర్చలని చేస్తున్న నిరవధిక సమ్మెకు ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు గతంలో వివోఏ లు దీక్ష చేస్తున్న సమయంలో ఇప్పుడు మంత్రి శాఖకు ఉన్నటువంటి సీతక్క మద్దతు తెలిపి తమ పార్టీ అధికారంలోకి వస్తే కనీసం మద్దతు ధరతో పాటు జీవిత బీమా ఆరోగ్య బీమా అందిస్తూ సెర్ఫ్ ఉద్యోగులుగా ప్రకటిస్తామని ప్రగాల్బాలు పలికిన సీతక్క, కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన వివో ఏ లను పట్టించుకోకపోవడం సిగ్గుచేటని ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వివోఏ లా కనీస వేతనం రు.20,000 లు గా చేయాలని, ఆరోగ్య భద్రత తో పాటు ప్రమాద బీమా వర్తింపజేయాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని అమలు



చేయాలని, అర్హులైన వివో ఏ లను సీసీలుగా గుర్తించాలని, జీవో 58 ని సవరించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా చేస్తున్నటువంటి దీక్షలోనే సమస్యను పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేస్తూ రాష్ట్రమంతట ఉద్యమాలు చేస్తామని వారు అన్నారు. ఈ మద్దత్తు తెలిపిన వారిలో ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు,ఉమ్మడి కరీంనగర్ నగర్ జిల్లా మాజీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా,ముస్తాబాద్ పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మెంగని మనోహర్, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి,ముస్తాబాద్ మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కోడె శ్రీనివాస్,మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ కొమ్మెట రాజమల్లు,బీ ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పరిదిపేట వెంకటేష్, గన్నే స్వామి, వంగూరి, దిలీప్,శేఖర్ ముస్తాబాద్ మండల వి ఒ ఏ లు తదితరులు పాల్గొన్నారు

## అడ్డగోలుగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

- మోయలేని భారాలతో ఆటో కార్మికుల జీవితాలు చిన్నాభిన్నం చేస్తున్న కేంద్రం.
- కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ పేదలను నిర్లక్ష్యం చేస్తున్న పాలకులు.
- కేవలం 11 రోజుల్లోనే ఐదు సార్లు ధరలు పెంచి నడ్డి విరిచిన ఎన్డీయే సర్కార్.
- స్వయం ఉపాధిపై ఆధారపడిన పేదలను నట్టేట ముంచుతున్న మోడీ.
- నిత్యం పెరుగుతున్న ఇంధన ధరలపై పోరాటాలు ఉధృతం చేస్తాం.
- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అర్ధ నగ్నంగా, ఆటోలను లాగుతూ విన్నూత నిరసన.
- ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య.



భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం / మే 29 / అక్షరం న్యూస్ –:
అడ్డగోలుగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు నిరసనగా యూనియన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని ఆటో కార్మికులు శుక్రవారం వినూత్న నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని పోస్టాఫీసు సెంటర్ నుంచి బస్టాండు సెంటర్ వరకు అర్ధ నగ్నంగా ఆటోలకు తాడుకట్టి లాగుతూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ స్వయం ఉపాధిపై ఆధారపడి జీవిస్తున్న ఆటో కార్మికులపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మోయలేని భారం మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ పేదలను నట్టేట ముంచుతోందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కేవలం 11 రోజుల్లోనే ఐదు సార్లు డీజిల్ ధర పెంచి ఆటో కార్మికుల నడ్డివిరిచారని మండిపడ్డారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. లాక్‌డౌన్ కష్టాల నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ఆటో కార్మికులను ఈ ధరల పెరుగుదల మరింత కుంగదీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎక్సైజ్ సుంకాలను తగ్గించి, కార్మికులను ఆదుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మర్రి కృష్ణ, అబ్బులు, మంద శ్రీను, బాబు జానీ, ఆరేల్లి, కృష్ణ, రాంబాబు, దేశి, బడుగు భాస్కర్, చింటూ, లక్ష్మణ్, సంపత్, విజ్జి, మండల రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా స్నేహ పూర్వక బంధాలు పెరుగుతాయి

- చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి



చొప్పదండి/కరీంనగర్, మే 29 (అక్షరం న్యూస్ )
క్రీడల ద్వారా స్నేహపూర్వక బంధాలు పెరుగుతాయని ఎస్ఐ నరేష్ రెడ్డి పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ క్రీడా మైదానం ఆవరణలో చొప్పదండి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడిపల్లి రూపా దేవి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ క్రికెట్ పోటీలను ఎస్ఐ ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిరంతరం శుభకార్యా లు ఫోటోలు వీడియోలు తీస్తూ బిజీ బిజీగా ఉండే ఫోటో వీడియో గ్రాఫర్లు ఐక్యంగా ఉండాలని ఉద్దేశంతో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు .క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస –గంగయ్య ,కౌన్సిలర్ సుజిత్ రెడ్డి ,రాజశేఖర్ తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి సిరి రవి ,కరీంనగర్ ,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు విజయ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి బొంగోని మధుసూదన్ నాయకులు వడ్లూరి శ్రీనివాస్ కొత్త గంగారెడ్డి, ముధం తిరుపతి ,వడ్లూరు శ్యాం కుమార్ ,భద్రాద్రి క్రికెట్ టీం నిర్వాహకుడు మరిమడ్ల రాజిరెడ్డి మల్లేశం పిట్టల శ్రావణ్ పిట్టల సందీప్ చొప్పదండి ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ బొడిగె అజయ్ కుమార్ గౌడ్ , ఉపాధ్యక్షుడు నెల్లి శేఖర్ ,ప్రధాన కార్యదర్శి అనుమాండ్ల మహేష్ ,కోశాధికారి సింహాచలం విశ్వమోహన్ ప్రచార కార్యదర్శి వడ్లూరు శశి, సభ్యులు తాటిపల్లి శివ, సిరిపురం శ్రీనివాస్ సామర్లపల్లి సుధాకర్, నాంపల్లి నరేష్ తెలుకుంట వేణు, పెద్ది శ్రీనివాస్, గజ్జల రమేష్, శేఖర్, వంశీ ,మహేష్, శ్యామ్ సురేష్ ,పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సొంతింటి పథకం రుణం రూ.30 లక్షలకు పెంచాలి

- కంపెనీ మెయిన్ హాస్పిటల్‌ను సూపర్ స్పెషాలిటీగా మార్చాలి.
- కొత్త ఆర్టీసీ బస్ స్టాండ్ నిర్మాణానికి రూ.14 కోట్లు మంజూరు చేయండి.
- సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మారు పేరు కేసులను పరిష్కరించాలి.
- సంస్థ పరిధిలోని కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే క్రమబద్ధీకరించాలి.
- కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలి.
- కొత్తగూడెం ఎమ్మెల్యే గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం / మే 29 / అక్షరం న్యూస్ –:
సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం వడ్డీ లేని గృహ సాయం రూ.10 లక్షల నుండి రూ.30 లక్షలకు పెంచాలని, 250 చదరపు గజాల ఇంటి స్థలాలతో కూడిన "సొంత ఇళ్ల పథకాన్ని" ప్రవేశపెట్టి అమలు చేయాలనీ, కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు కోరారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి పనులతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కొత్తగూడెంలోని సింగరేణి మెయిన్ హాస్పిటల్‌ను సూపర్ స్పెషాలిటీగా మార్చడం ద్వారా కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు ప్రాంతాల కార్మికులతో పాటు ఇతర ఏరియాల కార్మికులకు మెరుగైన వైద్యం అందుతుందని, అలాగే కొత్తగూడెంలో నూతన ఆర్టీసీ బస్ స్టాండ్ నిర్మాణానికి సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధుల నుండి రూ.14.00 కోట్లు మంజూరు చేయాలని కోరామన్నారు. సంస్థలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మారు పేరు కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, అధికారుల పీఆర్‌పీ బకాయిలను విడుదల చేయాలని కోరారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పిస్తూ తక్షణమే క్రమబద్ధీకరించాలని, వేతనాలు పెంచాలని, కొత్తగూడెం నియోజకవర్గంలో రోడ్ల విస్తరణ చేపట్టాలని, బస్ స్టాండ్ నుండి త్రిమాత టెంపుల్ వరకు, హెడ్ ఆఫీస్ నుండి మెయిన్ హాస్పిటల్ వరకు లైటింగ్ ను సంస్థద్వారా తక్షణమే పనులు ప్రారంభించాలని, పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి హేమచంద్రాపురం రోడ్డును ఫోర్–లేన్‌గా మార్చాలని, 14వ వార్డు రామాలయం నుండి ఎన్ హెచ్–30 వరకు రోడ్డు అభివృద్ధికి సహకరించాని కోరామన్నారు. బాబు క్యాంప్, రామావరంలో బీటీ రోడ్లను సీసీ రోడ్లుగా మార్చాలని, పాత దుకాణాల స్థానంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. లీజు భూములను మున్సిపాలిటీకి అప్పగించాలని, ఉద్యోగుల బదిలీల అభ్యర్థనలను పరిశీలించాలని, పెర్క్స్ పై ఆదాయపు పన్నును రీయింబర్స్ చేయాలన్నారు. సింగరేణి బలోపేతానికి కొత్త బొగ్గు ప్రాజెక్టులు కేటాయించాలని, దివంగత జేటీఓ చల్లా రాజా శ్రీనివాస్ కుమారుడు, వినికిడి లోపం గల చల్లా భరద్వాజ్‌కు కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలని కోరామని, తన ప్రతిపాదనలపై సిఎండి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## ఎస్ఆర్ఎస్పి కెనాల్ బ్రిడ్జ్ సైడ్ వాల్‌ను వెంటనే పునరుద్ధరించాలి

- బీజేవైఎమ్ జిల్లా నాయకులు సంగ నరేష్ డిమాండ్



చొప్పదండి /కరీంనగర్,మే 29 (అక్షరం న్యూస్ )
ధర్మారం రాష్ట్ర రహదారిపై మర్లవాడ వద్ద ఉన్న ఎస్ఆర్ఎస్ పి (ఎస్సారెస్పీ ) కెనాల్ బ్రిడ్జ్ సైడ్ వాల్ (రక్షణ గోడ) కూలిపోయి ప్రమాదకరంగా మారిందని, దానిని యుద్ధప్రాతిపదికన వెంటనే పునరుద్ధరించాలని బిజెవైయం జిల్లా నాయకులు సంగ నరేష్ డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆయన శనివారం సంబంధిత అధికారి ఏఈఈ నరేష్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా సంగ నరేష్ మాట్లాడుతూ చొప్పదండి – ధర్మారం ప్రధాన రహదారి గుండా నిత్యం వేలాది వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. మర్లవాడ వద్ద ఉన్న కెనాల్ బ్రిడ్జ్ సైడ్ వాల్ దెబ్బతినడం వల్ల రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వాహనాలు కెనాల్‌లోకి దూసుకెళ్లి పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రయాణికుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని, అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జ్ సైడ్ వాల్ మరమ్మతు పనులను చేపట్టాలని కోరారు. దీనిపై ఏఈఈ నరేష్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రాబోయేది కెసిఆర్ ప్రభుత్వమే,సైనికుల్లా పని చేయండి

- మాజీమంత్రి కేటీఆర్



చొప్పదండి /కరీంనగర్,మే 29( అక్షరం న్యూస్ )
కార్యకర్తలు అధైర్య పడవద్దని రాబోయేది తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వమేనని, ప్రస్తుతం పార్టీని కింది స్థాయిలో పటిష్ఠపరి చేందుకై అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఇన్చార్జిలను నియమించడం జరిగిందని, నియమించిన ఇన్చార్జీలు పూర్తి బాధ్యత తీసుకొని సైనికుల్లా పనిచేసి పార్టీని పటిష్ఠ పరుస్తూ, కార్యకర్తలను సమన్వయం చేస్తూ వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపును ఖరారు చేసే దిశగా ముందుకు సాగాలని మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, రామగుండం నియోజకవర్గానికి డిజిటల్ మెంబర్షిప్ ఇన్చార్జిగా నియమించడంతో శు క్రవారం రవీందర్ రెడ్డి కేటీఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ యువకులైన మీకు అత్యంత బాధ్యతాయుతమైన పదవిని అప్పజెప్పడం జరిగింది అని, అంతే బాధ్యతగా తీసుకొని సైనికుల పనిచేస్తూ నియోజకవర్గంలో అందరినీ కలుపుకొని ఏకత్రాటిపై తీసుకువస్తూ కార్యకర్తలను చైతన్యవంతం చేస్తూ పార్టీ అభ్యర్థులే గెలుపే లక్ష్యంగా తీర్చిదిద్దాలని రవీందర్ రెడ్డిని కేటీఆర్ కోరారు. తనకు ఇచ్చిన బాధ్యతను చాలెంజ్ గా తీసుకొని రామగుండం నియోజకవర్గంలో డిజిటల్ మెంబర్షిప్ లో రికార్డు స్థాయిలో చేసి రాష్ట్రంలో ఆదర్శవంతమైన డిజిటల్ మెంబర్షిప్ నియోజకవర్గంగా తీర్చిదిద్ది మీ ముందుకు వస్తానని కేటీఆర్ కు రవీందర్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. త్వరలో రామగుండం నియోజకవర్గంలో అందరు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలను కలిసి డిజిటల్ సభ్యత్వం వేగవంతం పై దృష్టి పెట్టి, అత్యధిక డిజిటల్ సభ్యత్వాలను చేపించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆటో స్ప్రే మిషన్ విరాళం




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే –29(అక్షరం న్యూస్ )
ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామం లో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రానికి గ్రామ రైతులకోసం రు. 90వేల రూపాయల విలువ గలఆటో స్ప్రే మిషన్ ను స్ట్రీట్ కాజ్ యూత్ అసెంబ్లీ హైదరాబాద్ వారు అందచేశారు ముఖ్యఅతిథిగా ఆత్మ చైర్మన్ కొండం రాజి రెడ్డి, గ్రామ సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు ఆత్మ డైరెక్టర్ కరెడ్ల కొండల్ రెడ్డి లు మాట్లాడుతూ వ్యవసాయరంగ అభివృద్ధితోపాటు రైతుల ఆర్థికాభివృద్ధి చెందేందుకు తోడ్పడుతుందన్నారు. రైతులకు శ్రమ తగ్గి వ్యవసాయం మరింత సులభంగా జరుగుతుందని గ్రామ ప్రజలు స్ట్రీట్ కాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ ఏఈఓ నరేష్ ఛీకోడు గ్రామ సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు, పంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు

## బత్తుల లింగారావు కి కట్టా కృష్ణార్జున రావు పరామర్శ...



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 29 వైరా (అక్షరం న్యూస్)
వైరా మున్సిపాలిటీ రెండో వార్డులో బిఆర్ఎస్ నాయకుడు బత్తుల లింగారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకి ప్యాక్చర్ అయిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు శుక్రవారం లింగారావు నివాసానికి వెళ్లి లింగారావుని పరామర్శించారు . పరామర్శించిన వారిలో ఎదునూరి శ్రీను,తిరుపతి శ్రీను ,భండారు వాసు, దేవుళ్ళ శ్రీను, ఓర్సు నాగరాజు, వేముల శ్రీను తదితరులు ఉన్నారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు స్వగ్రామంలో జనసేన నిరసన



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 29/ అక్షరం న్యూస్ –:
జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పై ప్రొఫెసర్ నాగేశ్వర రావ్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ను నిర్వహించి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఖండిస్తూ జనసేన పార్టీ అడ్ హాక్ కమిటీ మెంబెర్ మాయ రమేష్, జనసేన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవుల సాగర్ నాయకత్వంలో ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు సొంత మండలమైన మందమర్రిలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కారిక్రమంలో ముఖ్య అతిధులుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ మంతెన సంపత్, నాయకులు పిట్టల సుధాకర్, ఓడ్నాల హరీష్, ఎర్రోజుల సదానందం, మేకల పవన్ కళ్యాణ్, ముక్తా అవినాష్, ఐ.టి కోఆర్డినేటర్ పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.

## అటవీయేతర భూమి కేటాయింపు స్థల పరిశీలన



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 29/అక్షరం న్యూస్ -:
మందమర్రి ఏరియాలో ప్రతిపాదిత రామకృష్ణాపూర్ ఉపరితల గని విస్తరణకు సంబంధించి సేకరించాల్సిన అటవీ భూమికి బదులుగా సమాన విస్తీర్ణంలో పరిహార అటవీ పెంపకం చేపట్టుటకు అటవీయేతర భూమి కేటాయింపుపై డి.ఎఫ్.ఓ రాహుల్ ఐ.ఎఫ్.ఓ కిషన్ జాదవ్, సింగరేణి అధికారులు స్థల పరిశీలన నిర్వహించారు. ఈ పరిహార అటవీ పెంపకానికి అనుకూలంగా శ్రీరాంపూర్ ఏరియాలోని శ్రీరాంపూర్ ఉపరితల గని డంప్ యార్డ్ కోసం సింగపూర్ గ్రామంలో సింగరేణి సంస్థ సేకరించిన డంప్ ను ప్రతిపాదించారు. ఆ భూమి భౌగోళిక స్థితి, విస్తీర్ణం, మట్టిగుణాలు, నీటి లభ్యత, చేరుకునే సౌకర్యాలు, భవిష్యత్ అటవీ అభివృద్ధి అవకాశాలు వంటి అంశాలను అధికారుల బృందం, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం అటవీ శాఖ అధికారులు భూమి అనుకూలతపై తమ సాంకేతిక అభిప్రాయాలను వెల్లడించారు. అవసరమైన ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు, పర్యావరణ నిబంధనలను పాటిస్తూ తదుపరి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. సింగరేణి సంస్థ గనుల విస్తరణతో పాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తూ చట్టపరమైన అన్ని అనుమతులు పొందిన అనంతరం మాత్రమే పనులు కొనసాగిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టూ. జి .ఎం జి.ఎల్ ప్రసాద్, డి. జి .ఎం సర్వే దేశాయ్, ఆర్.కె.ఓ. సి మేనేజర్ పంకజ్, ఫారెస్ట్ అధికారి నవీన్, ఎస్టేట్ ఆఫీసర్ నవనీత, జూనియర్ సర్వే ఆఫీసర్ నరేష్, మరియు ఇతర ఉన్నతాధికారులు, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## .గుర్తింపు సంఘం ఎ.ఐ.టి.యూ.సి తో స్ట్రక్చర్ సమావేశం



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 29/అక్షరం న్యూస్ -:
మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన గుర్తింపు సంఘం (ఏ.ఐ.టి.యు.సి) యూనియన్ తో 18వ స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. సింగరేణి ఉద్యోగుల పలు సమస్యలపై శుక్రవారం మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు సంఘం ఏ.ఐ.టి.యు.సి నాయకులతో నిర్మాణాత్మక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జి.ఎం ఎన్.రాధాకృష్ణ గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని సింగరేణి సంస్థ ఉత్పత్తి మరియు ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రాదాన్యతను ఇస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా గడిచిన సమావేశంలో జరిగిన పనుల యొక్క పురోగతి గురించి చర్చించారు. ఈ సందర్భంగా జి.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు, ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు..ఈ కార్యక్రమంలో కె.కె గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏ.ఐ.టి.యూ.సి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ అశోక్, డీజీఎం ఐ.ఈ.డి కిరణ్ కుమార్, ఎ.ఐ.టి.యూ.సి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఏ.ఐ.టి.యూ.సి రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, డి.జి.ఎం వర్క్ షాప్ ఈ అండ్ ఎం దూప్ సింగ్,డి.వై.పి.ఎం సందీప్, సివిల్ ఎస్.ఇ శ్రీధర్, ఏఐటీయూసీ జి.ఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, సీనియర్ అధికారులు, ఏ.ఐ.టి.యూ.సి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ జీవోలతో భూ ఒప్పందాలు

- **నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ భమికి ఎసరు**
- **నకిలీ ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు**

మేడ్చల్,మే29 ఫేక్ జీఓలు, అక్రమ భూ ఒప్పందాల ద్వారా భారీ మోసానికి పాల్పడిన ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో నిమ్మల రాజేష్ గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల సాయికిరణ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సహా మరికొందరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. గండిపేట సర్వే నెంబర్ 18లోని ప్రభుత్వ భూమిపై నకిలీ పత్రాలు సృష్టించి, ఆ భూమిని తమదిగా చూపిస్తూ ఫేక్ జీఓలు తయారు చేసినట్లు దర్యాప్తులో తేలింది. వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా ఈ నకిలీ జీఓలను వైరల్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రభుత్వం భూమిని క్రమబద్ధీకరించినట్లు చెబుతూ ఐదు ఫేక్ జీఓలను సృష్టించిన నిందితులు, ఆ భూమిని ఎకరాకు రూ.3.5 కోట్లకు అమ్మేందుకు కుట్ర చేసినట్లు సమాచారం. ఈ భూమి డీల్‌లో బొల్లా రమేష్, బ్రహ్మనాయుడుతో ఒప్పందం కుదిరినట్లు దర్యాప్తులో బయటపడింది. బొల్లా బ్రహ్మనాయుడుకు నిమ్మల కుటుంబం నుండి రెండు విడతలుగా డబ్బు ట్రాన్స్‌ఫర్ అయినట్లు పోలీసులు తెలిపారు. ఒకసారి కోటి రూపాయలు, మరోసారి 25 లక్షలు ట్రాన్స్‌ఫర్ అయినట్లు గుర్తించారు. మొత్తం భూ లావాదేవీల్లో సుమారు నాలుగు కోట్లు చేతులు మారినట్లు దర్యాప్తులో తేలింది. కోర్టు ఆదేశాలతో నిందితుల ఇళ్లలో సోదాలు నిర్వహించి, బ్యాంక్ పాస్‌బుక్స్, మొబైళ్లు, ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ తెలిపారు. చట్టబద్ధ హక్కులు లేకపోయినా ప్రభుత్వ పోరంబోకు భూమిపై హక్కులు ఉన్నట్లు చూపించే ప్రయత్నం చేసినట్లు వెల్లడించారు.

# వినియోగదారుల ఆదరాభిమానాలు చూరగొంటున్న అంజనీపుత్ర

- **సామాజిక బాధ్యతగా సేవ కార్యక్రమాల నిర్వహణ.**

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 29/ అక్షరం న్యూస్ -:
జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల నమ్మకం, అభిమానంతో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రియల్ ఎస్టేట్ రంగంలో దిగ్గజ సంస్థగా ఎదిగారు. జిల్లాలో అనేక వెంచర్లు ప్రారంభించి, రియల్ ఎస్టేట్ రంగంలో తన ప్రయాణాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తున్నారు. మధ్య తరగతి, ధనిక వర్గాల సొంత ఇంటి కలను నెరవేరుస్తూ, జిల్లాలో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తనకంటూ ప్రస్థానాన్ని గణనీయంగా కొనసాగిస్తుంది. ఈ క్రమంలో జిల్లాలోని మందమర్రి మండలం వెంకటాపూర్ లేమూరు గ్రామంలో అంజనీపుత్ర యాజమాన్యం అనుబంధ సంస్థ ఎవర ఎస్కేప్స్ పేరుతో నూతనంగా వెంచర్ను ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో అనేక వెంచర్లను ప్రారంభించి, విజయవంతంగా విక్రయాలు నిర్వహించిన అంజనీ పుత్ర యాజమాన్యం వెంకటాపురం లేమూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్లో సైతం వినియోగదారుల ఆదరాభిమానాలు చూరగొంటుందని అనడం లో ఎలాంటి అతిశయోక్తి లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. వివిధ ప్రాంతాలలో వ్యాపారం కొనసాగిస్తూ, ప్రజల నమ్మకాన్ని, అభిమానాన్ని పొందిన అంజనీ పుత్ర సంస్థ తన సుదీర్ఘ ప్రయాణంలో ఈ





నూతన వెంచర్ తో మరో కొత్త మైలు రాయిని సొంతం చేసుకుంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా నమ్మకమైన సంస్థగా జిల్లా తోపాటు ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా అంజనీపుత్ర సంస్థకు బలమైన వినియోగదారుల మద్దతు కలదు. ప్రజల విశ్వాసం, వినియోగదారుల నమ్మకం, డైరెక్టర్ల కృషి ఫలితంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉత్తర తెలంగాణలో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రథమ స్థానంలో కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అంజనీ పుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి, ఇతర డైరెక్టర్లు, సిబ్బంది సమిష్టి కృషితో ప్రజల ఆదరాభిమానాలు, వినియోగదారుల నమ్మకంతో పాటు ఎన్నో పురస్కారాలు, సత్కారాలు అందుకోవడం విశేషం.

**సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాల నిర్వహణ**

అంజనీ పుత్ర సంస్థ రియల్ ఎస్టేట్ రంగం తోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక కర్తవ్యాన్ని నెరవేరుస్తుంది. జిల్లాలో ఏ కార్యక్రమం నిర్వహించిన అంజనీపుత్ర వైపు ప్రజలు చూస్తుంటారు. ఏ కార్యక్రమానికైనా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వివిధ కార్యక్రమాలకు సహాయం అందజేసి, వారి మనుగడను తోడ్పాటు అందిస్తూ, ప్రజల నమ్మకాన్ని, నెరవేరుస్తున్నారు. ఎంతోమంది క్రీడాకారులకు, కళాకారులకు చేయూతనందించడంలో అంజనీపుత్ర యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటు వస్తుంది. అనేక సామాజిక, ఆధ్యాత్మిక, క్రీడ కార్యక్రమాల్లో అంజనీపుత్ర యాజమాన్యం సామాజిక బాధ్యతగా సహాయం అందజేస్తున్నారు. అదే పరంపరను కొనసాగిస్తూ, అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ దిగ్గజ రియల్ ఎస్టేట్స్ సంస్థగా ఉత్తర తెలంగాణ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించి, తనతో పాటు పలువురికి ఉపాధి కల్పించడంతోపాటు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మరో దిగ్గజ సంస్థగా ఎదుగుతుందని మార్కెట్ వర్గాలు ధీమాగా తెలుపుతున్నాయి.

# కాలంతో పోరాడలేక చతికిల పడ్డ కమ్యూనిస్టులు





న్యూఢిల్లీ,మే29 కేరళ సిఎంగా ఉండగానే పినరయ్ విజయ్‌పై ఆరోపణలు వచ్చాయి. కూతురికి లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేశారన్న అభియోగాలు వచ్చాయి. ఇందులో ఆనాటి నుంచే కేసు నడుస్తోంది. తాజాగా ఇప్పుడు ఇడి రంగంలోకి దిగడంతో ఇది కాంగ్రెస్, బిజెపిల కుట్ర అని, లెఫ్ట్ పార్టీని దెబ్బతీసే కుయుక్తి అంటూ విమర్శలు చేస్తున్నారు. చాలా విచిత్రంగా ఈ రెండు పార్టీలు కలుస్తాయా అన్నది కమ్యూనిస్టులే చెప్పాలి. మరో విషయమేమంటే ఎన్నికల సందర్భంగా రాహుల్ తన ప్రచారంలో బిజెపి లెఫ్ట్‌తో కుమ్మక్కయిందని ఆరోపించారు. కాంగ్రెస్- బిజెపి రెండూ కూడబలుక్కొని కేరళంలో సిపిఎం ప్రతిష్టను దెబ్బతీయటానికి బరి తెగించాయని విమర్శలు చేస్తున్నారు. ఎన్నికలకు ముందు ఇడి నోటీసులు ఇవ్వటంతో వ్యవహారం మొదలైంది. దేశంలో ప్రతిపక్ష పార్టీలపైనా, నాయకులపైనా అవినీతి ఆరోపణలు గుప్పించడం, ఆ తరువాత తన గుప్పిట్లో పెట్టుకున్న దర్యాప్తు సంస్థల చేత దాడులు చేయించడం కేంద్రంలోని మోడీ-షా ప్రభుత్వం చాలాకాలంగా అనుసరిస్తున్న విధానం అని దాదాపు అన్ని పార్టీలు చేస్తున్న ఆరోపణలే. ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌ల మీద సాగించిన దాష్టీకం, ఇందులో భాగమని సిపిఎం ఆరోపణ. అవినీతి పంకిలం అంటించి రాజకీయ లబ్ది పొందాలనే బిజెపి కుట్రపూరిత వ్యూహం అత్యంత దిగజారుడుతనానికి నిదర్శనంగా ఇప్పుడు సిపిఎం ఆరోపిస్తోంది. కేరళంలో అధికారం కోల్పోయాక సిపిఎం బహుశా కనుమరుగైనట్లుగానే భావించాలి. కేరళంలో కొంత మిణుకుమిణుకుమంటున్నా,దేశంలోని అనేక రాష్ట్రాల్లో అసలు ఉనికి లేకుండా పోయింది. ముఖ్యంగా కమ్యూనిస్టులు నేలవిడిచి సాము చేయడం, పడికట్టు సిద్ధాంతాల నుంచి బయటపడక పోవడం, గతంలో లాగా పోరాటలకు దూరంగా ఉండడం వంటివన్నీ వారిని తుడిచిపెట్టేలా చేశాయి. కేరళంలో విజయన్ కుమార్తె నిర్వహణలోని సంస్థ అందించిన సేవల నిమిత్తం పొందిన ప్రతిఫలాన్ని వివాదాస్పదం చేసి, మనీ లాండరింగ్ సెక్షన్లు బనాయించిందన్నది సిపిఎం ఆరోపణగా ఉంది. రాహుల్ గాంధీ ఇంకో రెండడుగులు ముందుకేసి, పినరయి విజయన్‌ను ఎందుకు అరెస్టు చేయరంటూ ప్రశ్నించాడట. కేరళంలో అధికారంలోకి వచ్చిన మరు క్షణం నుంచి ఒకపక్క కాంగ్రెస్, మరోపక్క సంఘ్ పరివార్ శక్తులూ సిపిఎంపై దాడులకు తెగబడుతున్నాయన్న వాదనను సిపిఎం తెరపైకి తెచ్చింది. విజయన్ ఇంటిపై కుట్రపూరిత దాడుల గురించి తెలిసిన వెంటనే దేశమంతా వెల్లువెత్తిన నిరసనలే ఎర్రజెండా పట్ల ప్రజల నమ్మకానికి నిదర్శనం అంటోంది. నిజానికి ఈ కేసు చాలా చిన్నది. దీనిని కోర్టులో తేల్చుకోవచ్చు. కానీ అలా చేయడం లేదు. లెఫ్ట్ రాజకీయాలకు వస్తే బెంగాల్లో 35 ఏళ్లపాటు అధికారంలో ఉండి చేసిందేమీ లేదు. కేరళలోనూ ప ఎద్దగా అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవు. తరిపురలోనూ అలాగే చేశారు. అందుకే ప్రజలు వీరిని ఇంటికి పంపించారు. ఈ దెబ్బతో దేశంలో ఇక లెఫ్ట్ పార్టీలకు కాలం చెల్లినట్లే. అభివృద్ధి చెందిన దేశాల్లో, అంటే సంపన్న, వలసవాద, పారిశ్రామిక దేశాల్లో కమ్యూనిస్టు భావజాలం అంతగా విస్తరించలేకపోయింది. వలస విముక్తి ఉద్యమాలు జోరందుకున్న లేదా నవస్వతంత్ర దేశా ల్లో మాత్రం దండిగా మార్మోగింది. అలాంటి దేశాల్లో భారత్ మొదటి వరుసలో ఉంటుంది. సాంప్రదాయిక భావజాల ప్రతినిధి అయిన ఆర్‌ఎస్‌ఎస్ ఆవిర్భవించిన 1925లోనే కమ్యూనిస్టు పార్టీ ఊపిరిపోసుకుంది. ఆర్‌ఎస్‌ఎస్ కుటుంబానికి చెందిన బీజేపీ తన అధికారాన్ని పటిష్టపరచుకుంటున్న తరుణంలో కమ్యూనిస్టులు కనుమరుగైపోతుండటం ఓ వైచిత్రి. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత 1951 -52 నాటి తొలి ఎన్నికల్లో వారు గణనీయమైన విజయాలు సాధించారు. నల్గొండ నుంచి కమ్యూనిస్టు నేత రావి నారాయణరెడ్డి, తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను

మించిన మెజారిటీ సాధించడం గురించి అప్పట్లో గొప్ప గా చెప్పుకొన్నారు. తాజాగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత దేశంలో కమ్యూనిస్టుల పలుకుబడి అడుగంటిన సూచనలు కనిపిస్తు న్నాయి. సు మారు 50 ఏండ్లలో ఏ రాష్ట్రంలోనూ కమ్యూనిస్టు ప్రభుత్వం లేని పరిస్థితి వచ్చింది. కేరళలో పినరయి విజయన్ ప్రభుత్వ ఓటమి కీలక పరిణామమే. దీంతో దేశ రాజకీయాల్లో కమ్యూనిస్టుల శకం అంతరించినట్టేననే వ్యాఖ్యానాలు వినిపిస్తుండటం గమనార్హం. ఒకప్పుడు కమ్యూనిస్టులు ప్రజల కోసం ఉద్యమాలు చేసేవారు. ఇప్పుడా పరిస్థితులు లేకుండ పోయాయి. కేరళ తర్వాత బెంగాల్, త్రిపుర ఇలా మొత్తం మూడు రాష్ట్రాల్లో వామపక్ష ప్రభుత్వాలు సుదీర్ఘకాలం కొనసాగాయి. కానీ ఇప్పుడదంతా గత వైభ వం. మారిన పరిస్థితుల్లో దానిని తిరిగి రాబట్టుకోవడం అంత సులభం కాదని మాత్రం చెప్పవచ్చు. కేంద్రంలో కాంగ్రెస్ ఆధిపత్యం వీగిపోయి, సంకీర్ణ ప్రభుత్వాల కాలంలో కమ్యూనిస్టులు హస్తినలో మంత్రి పదవులూ చేపట్టారు. ఓ దశలో కమ్యూనిస్టు సీనియర్ నేత జ్యోతిబసును ప్రధాని పదవి చేపట్టే అవకాశమూ తలుపు తట్టింది. అంతటి ఉన్నతస్థితి నుంచి, నేడు ఏమాత్రం ప్రాముఖ్యం లేని స్థాయికి కమ్యూనిస్టులు పడిపోయారు. కేరళంలో తమను ఓడించిన కాంగ్రెస్‌తో తెలంగాణలో అంటకాగడం, ఒకటి రెండు స్థానాల కోసం వెంపర్లాడటం వారి దైన్యాన్ని కండ్లకు కడుతున్నది. భారత్‌లో పార్లమెంటరీ పంథాలో వెళ్లిన కమ్యూనిస్టులు కనుమరుగవుతుంటే, మరోవైపు సాయుధ పోరాటాన్ని ఎంచుకున్న కమ్యూనిస్టులు కగార్ ధాటికి నేలకొరుగుతున్నారు. కమ్యూనిస్టుల 'చారిత్రిక తప్పిదాలు', ప్రజల్లో పెరిగిన వినిమయతత్వం అందుకు దారితీశాయి అనేది అక్షరసత్యం. ప్రజలిప్పుడు డబ్బు సంపాదించటం, ఖర్చు పెట్టటం గురించి తప్ప విప్లవాలు, ఉద్యమాల గురించి ఎక్కువగా ఆలోచించటం లేదు. కాలం చెల్లిన వ్యూహాలు, ఎత్తుగడలూ కమ్యూనిస్టుల మహాప్రస్థానానికి బ్రేకులు వేశాయి. మొత్తంగా ఇప్పుడు కమ్యూనిస్టుల భవిష్యత్ ఏంటన్నది కాలమే చెప్పాలి. పినరయ్ విజయ్ లాంటి వారు కూతురుకు మేలు చేయడం కోసం అవినీతి బురద తొక్కడం కూడా కాల వైచిత్రమే.

## కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్టరింగ్ యూనిట్

- **200 ఇంటర్ సిటీ రైళ్ల తయారీకి రంగం సిద్ధం**
- **ప్రధాని మోడీ, మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు**

హైదరాబాద్,మే29 కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు 200 ఇంటర్‌సిటీ రైళ్ల తయారీ బాధ్యతను ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అప్పగించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిరంతర సహకారం అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందించారు. రాబోయే ఐదేళ్లలో 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దీనిపై సమీక్ష నిర్వహించి, ఆ బాధ్యతను కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు అప్పగిస్తూ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. ఈ ఇంటర్‌సిటీ రైళ్లు 20 కోచ్‌ల కాన్ఫిగరేషన్‌తో, ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్, సురక్షితమైన కోచ్ డిజైన్ వంటి ఆధునిక సదుపాయాలను కలిగి ఉంటాయని ఆయన పేర్కొన్నారు. వీటిని సాధారణంగా సుమారు 300 కిలోమీటర్ల దూరం ఉన్న మార్గాల్లో నడిపిస్తారని తెలిపారు. అలాగే ప్రతి ట్రిప్‌లో చాలా స్టాప్‌లు ఉంటాయని కేంద్ర మంత్రి చెప్పారు.ఇంటర్‌సిటీ రైళ్లు గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణాలు, నగరాల మధ్య ప్రజలు సులభంగా ప్రయాణించేందుకు ఈ రైళ్లు ఉపయోగపడతాయని అన్నారు. ఇవి తమ సమీప పట్టణాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటాయని చెప్పారు. అలాగే ఆరోగ్యం, ఉద్యోగం, ఉపాధి కోసం ప్రయాణించే సామాన్య ప్రజలకూ ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

# శుభ్‌మన్ సూపర్ సెంచరీ

- ఫైనల్లో గుజరాత్
- క్వాలిఫయర్-2లో రాజస్థాన్ ఓటమి
- వైభవ్ మెరుపులు వృథా



ముల్లన్‌పూర్ : ఐపీఎల్19వ సీజన్‌లో బేబీ బాస్ వైభవ్ సూర్యవంశీ (47 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 96) మెరుపులకు.. రాజస్థాన్ రాయల్స్ పోరాటానికి తెరపడింది. 15 ఏండ్ల ఈ యువ కెరటం ఆడిన మరో అద్భుత ఇన్నింగ్స్ ఆ జట్టును ఫైనల్ చేర్చలేకపోయింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (53 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సర్లతో 104) క్లాసిక్ సెంచరీతో చేసిన గర్జనకు తోడు సాయి సుదర్శన్ (32 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్‌తో 58) సత్తా చాటడంతో రాజస్థాన్‌కు చెక్ పెట్టిన గుజరాత్ టైటాన్స్ మూడోసారి తుదిపోరుకు దూసు కెళ్లింది. శుక్రవారం జరిగిన క్వాలిఫయర్-2లో జీటీ 7 వికెట్ల తేడాతో రాయల్స్‌ను చిత్తు చేసింది. ఆర్‌ఆర్ ఇచ్చిన 215 టార్గెట్‌ను 18.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి అలవోకగా ఛేదించింది. తొలుత రాజస్థాన్ 20 ఓవర్లలో 214/6 స్కోరు చేసింది. వైభవ్‌తోపాటు జడేజా (45నాటౌట్) చివర్లో ఫెరీరా (11 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 38 నాటౌట్) కూడా రాణించారు. హోల్డర్, రబాడ చెరో రెండు వికెట్లు తీశారు. గిల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్లో ఆర్సీబీతో జీటీ అమీతుమీ తేల్చుకోనుంది.

### కెప్టెన్ గిల్ ముందుండి...

క్వాలిఫయర్-1లో తేలిపోయిన గుజరాత్ టాపార్డర్ ఈసారి అద్భుతంగా ఆడింది. ఓపెనర్లు సుదర్శన్, గిల్ తొలి వికెట్‌కు 167 రన్స్ జోడించి ఫైనల్‌కు బాట వేశారు. భారీ ఛేదనలో క్లాసిక్ షాట్లతో హోరెత్తించారు. ఏ ఒక్క బౌలర్‌ను వదలకుండా శిక్షించి ఛేజింగ్‌ను వన్‌సైడ్ చేశారు. ఫామ్‌లో ఉన్న ఆర్చర్ తొలి ఓవర్లోనే చెరో రెండు ఫోర్లతో తమ ఉద్దేశం ఏంటో చెప్పారు. ఆర్చర్‌ను టార్గెట్ చేసిన గిల్ మరో రెండు ఫోర్లు రాబడితే.. బర్గర్, తుషార్‌కు సుదర్శన్ రెండేసి బౌండరీలతో స్వాగతం పలికాడు. ఓపెనర్ల జోరుకు పవర్‌ప్లేను 69/0తో ముగించింది. ఆ తర్వాత గిల్‌గేరు మార్చి మరింత స్పీడు పెంచారు. తుషార్ వేసిన తొమ్మిదో ఓవర్లో 6,4,4 బాది 30 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకోవడంతో పాటు స్కోరు వంద దాటించాడు. పదో ఓవర్లో బంతిని అందుకున్న జడేజాను 6,6,4తో శిక్షించడంతో స్టేడియం హోరెత్తింది. కెప్టెన్‌ను చూసి సుదర్శన్ సైతం వేగం అందుకున్నాడు. యశ్‌రాజ్ బౌలింగ్‌లో తొలి సిక్స్ కొట్టి అర్ధ శతకం అందుకున్నాడు. ఈ జోరు చూస్తుంటే ఇద్దరే లక్ష్యాన్ని కరిగించేలా కనిపించారు. కానీ, బ్రిజేశ్ వేసిన 13వ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన సాయి.. ఐదో బాల్‌ను కట్ షాట్‌తో బౌండరీకి పంపే ప్రయత్నంలో జారి పోయిన బ్యాట్ వికెట్లపై పడటంతో గత మ్యాచ్ మాదిరిగా హిట్ వికెట్‌గా ఔటయ్యాడు. జడ్డూ బౌలింగ్‌లో ఎక్స్‌ట్రా కవర్ మీదుగా ఫోర్ కొట్టి సెంచరీ (47 బంతుల్లో) పూర్తి చేసుకున్న గిల్‌ను తర్వాతి ఓవర్లో ఆర్చర్ ఎల్బీ చేసినా అప్పటికే మ్యాచ్ జీటీ చేతుల్లోకి వచ్చేసింది. తెవాటియా (17 నాటౌట్), సుందర్ (16), బట్లర్ (9 నాటౌట్) లాంఛనం పూర్తి చేశారు.

### పట్టువదలని సూర్యవంశీ

తన స్టయిల్‌కు భిన్నంగా పరిస్థితులకు తగ్గట్టుగా ఆడిన వైభవ్ ముందుండి నడిపించగా.. చివర్లో ఫెరారీ మెరుపు బ్యాటిం గ్‌తో రాజస్థాన్ మంచి స్కోరు చేసింది. టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు వచ్చిన ఆ టీమ్‌కు ఆరంభంలోనే వరుస ఎదురుదెబ్బలు తగిలాయి. సిరాజ్ తొలి ఓవర్లోనే ఓపెనర్ జైస్వాల్ (1)ను ఔట్ చేయగా.. రెండో ఓవర్లో జురెల్ (7)ను రబాడ వెనక్కుపం పడంతో ఆర్‌ఆర్ 9/2తో నిలిచింది. అయితే నాలుగో నంబర్‌లో వచ్చిన జడేజాతో కలిసి వైభవ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే బాధ్యత తీసుకున్నారు. పిచ్ నుంచి అంతగా సహకారం లేకపో వడం.. ప్రత్యర్థి పేసర్లు షార్ట్ పిచ్ బాల్స్, బౌన్సర్లతో పరీక్షిస్తుండగా.. వైభవ్ తన శైలికి భిన్నంగా జాగ్రత్తగా ఆడుతూనే చెత్త బాల్స్‌ను మాత్రం శిక్షించాడు. సిరాజ్ వేసిన మూడో ఓవర్లోనే మూడు ఫోర్లు కొట్టిన అతను రబాడ వేసిన 153 కి.మీ స్పీడ్ బంతిని స్ట్రెయిట్ సిక్స్‌గా కొట్టడం ఇన్నింగ్స్‌కే హైలైట్. మరో ఎండ్‌లో జడేజా కూడాక్రమం తప్పకుండా బౌండరీలు రాబట్టడంతో పవర్‌ప్లేను రాజస్థాన్ 70/2తో ముగించింది. చేతి నొప్పి కారణంగా జడేజా రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగ్గా.. తొమ్మిదో ఓవర్లో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ పరాగ్ (11) 4,6 కొట్టి ఔటయ్యాడు. అతనితో పాటు షనక (3)ను హోల్డర్ పెవిలియన్ చేర్చగా.. మధ్యలో ప్రసిధ్ బౌలింగ్‌లో వైభవ్ ఇచ్చిన క్యాచ్‌ను సుదర్శన్ డ్రాప్ చేశాడు. అప్పటికి 46 రన్స్ వద్ద ఉన్న వైభవ్ ఈ చాన్స్‌ను సద్వినియోగం చేసుకున్నాడు. ప్రసిధ్ బౌలింగ్‌లో ఆర్చర్ (7) కీపర్‌కు చిక్కడంతో 118/5తో నిలిచిన జట్టును సూర్యవంశీ ఆదుకున్నాడు. 31 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్న అతను మళ్లీ బ్యాటింగ్‌కు వచ్చిన జడేజా తోడుగా స్పీడు పెంచాడు. రబాడ, సిరాజ్ ఓవర్లలో ఒక్కో సిక్స్ కొట్టిన వైభవ్.. హోల్డర్ వేసిన 16వ ఓవర్లో 4,6,6తో స్కోరు 150 దాటించాడు. ఆపై స్పిన్నర్ సుందర్‌ను రెండు సిక్సర్లతో శిక్షించిన వైభవ్ సెంచరీ చేసేలా కనిపించాడు. కానీ, 18వ ఓవర్లో రబాడ షార్ట్ పిచ్ బాల్‌ను అప్పర్ కట్ షాట్ ఆడిన సూర్య.. ప్రసిధ్‌కు క్యాచ్ ఇచ్చి నిరాశగా వెనుదిరిగాడు. ప్రసిధ్ బౌలింగ్‌లో రెండు ఫోర్లు, స్పిన్నర్ రషీద్ వేసిన ఆఖరి ఓవర్లో నాలుగు సిక్సర్లతో విరుచుకుపడిన ఫెరీరా జట్టుకు మంచిస్కోరు అందించాడు.



# స్మృతి మంధాన గోల్డెన్ డకౌట్



ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత మహిళా జట్టు ఓపెనర్ స్మృతి మంధాన ఓ చెత్త రికార్డు నెలకొల్పింది. ఈ మ్యాచ్‌లో స్మృతి ఇన్నింగ్స్ తొలి బంతికే డకౌట్ అయింది. ఇప్పటి వరకు టీమిండియా తరఫున ఇన్నింగ్స్ తొలి బంతికే ఎవ్వరూ డకౌట్ కాలేదు.. ఈ చెత్త రికార్డు అందుకున్న తొలి బ్యాటర్‌గా స్మృతి మంధాన నిలిచింది. ఈ మ్యాచ్‌లో జెమీమా రోడ్రిగ్స్, యస్తికా భాటియా రాణించడంతో భారత్ భారీ స్కోర్ చేసి 38 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది.ఐసీసీ మహిళల టీ 20 వరల్డ్‌కప్ ముందు టీమిండియా ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ ఆడుతోంది. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా చెమ్స్‌ఫోర్డ్‌లో గురవారం తొలి మ్యాచ్ జరగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా టెంపరరీ కెప్టెన్ స్మృతి మంధాన ఓ చెత్త రికార్డు నెలకొల్పింది. టీమిండియా ఇన్నింగ్స్ ఆరంభించిన స్మృతి మంధాన తొలి బంతికే అవుటయింది. ఇంగ్లండ్ పేసర్ లారెన్ బెల్ వేసిన బంతిని డిఫెండ్ చేయగా అది చార్లీ డీన్ చేతుల్లోకి వెళ్లింది. దాంతో స్మృతి మంధాన మొదటి బంతికే డకౌట్ అయింది. టీమిండియా ఉమెన్స్ టీ20 చరిత్రలో మొదటి బంతికే డకౌట్ అయిన తొలి బ్యాటర్‌గా చెత్త రికార్డును మూటగట్టుకుంది. టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌లో భారత మహిళల తరఫున అత్యధిక పరుగులు చేసిన స్మృతి మంధానకు ఇది ఆరో డకౌట్. టీమిండియా ఉమెన్స్ జట్టులో టీ20ల్లో అత్యధిక డకౌట్స్ అయిన ప్లేయర్‌గా మాత్రం షెఫాలీ వర్మ ముందు వరుసలో ఉంది. షెఫాలీ వర్మ ఏడు డకౌట్లతో మొదటి స్థానంలో ఉండగా.. టీమిండియా కెప్టెన్ హర్మత్ ప్రీత్ కౌర్ 6, స్మృతి మంధాన 6, జెమీమా రోడ్రిగ్స్ 6, దీప్తి శర్మ ఆరుసార్లు డకౌట్ అయ్యి ఆ తర్వాత స్థానాల్లో నిలిచారు. ఇక తొలి టీ20 మ్యాచ్‌కి కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ దూరమైంది. ఎలాంటి గాయం కానీ, ఫిట్‌నెస్ సమస్య కానీ లేదని.. కేవలం విశ్రాంతి కోసమే ఆమె దూరమైనట్లు టాస్ సమయంలో స్మృతి మంధాన తెలిపింది. మిగతా మ్యాచ్‌లకు హర్మన్ అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే తొలి బంతికే వికెట్ కోల్పోయిన టీమిండియా ఈ మ్యాచ్‌లో మంచి స్కోరే నమోదు చేసింది. షెఫాలీ వర్మ కూడా 2 పరుగులకే అవుటవ్వడంతో మొదటి ఓవర్‌లోనే భారత్ ఓపెనర్లు ఇద్దర్నీ కోల్పోయింది. ఆ తర్వాత యస్తిక భాటియా, జెమీమా రోడ్రిగ్స్ కలిసి టీమిండియా స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. భాటియా 54, రోడ్రిగ్స్ 69 పరుగులు చేయగా ఆఖర్లో దీప్తి శర్మ 22 పరుగులు చేయడంతో భారత్ 188/7 పరుగులు చేసింది. భారత్ అందించిన 189 పరుగుల లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ వికెట్ కీపర్ ఎమీ జోన్స్ 67 పరుగులతో పోరాడినప్పటికీ 20 ఓవర్లలో 150/8 పరుగులు మాత్రమే చేసింది. దాంతో టీమిండియా 38 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ ఆధిపత్యంలో ఉంది.

# భారత క్రికెట్‌లోకి వైభవ్ సూర్యవంశీ ఆగమనం

పదిహేనేళ్ల వయసులో పిల్లలు ఆటపాటలతో కాలం గడుపుతారు. కానీ, ఆ పాలబుగ్గల చిన్నారి మాత్రం ప్రపంచ స్థాయి మేటి బౌలర్లను తన బ్యాట్‌తో చీల్చి చండాడుతున్నాడు. ఐపీఎల్‌లో పరుగుల విధ్వంసం సృష్టిస్తున్న ఈ సంచలన ఆటగాడిపై తాజాగా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా లోకంలో దావానలంలా వ్యాపించాయి.రాజస్థాన్ రాయల్స్ తరపున బరిలోకి దిగి ఐపీఎల్ 2026 సీజన్‌ను ఊపేస్తున్న వైభవ్ సూర్యవంశీ ఆటతీరుకు యావత్ క్రికెట్ ప్రపంచం ఫిదా అవుతోంది. మొన్నటి ఎలిమినేటర్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టుపై కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులు బాది ఈ యువ సంచలనం సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. ప్రపంచంలోనే అత్యుత్తమ కెప్టెన్, బౌలర్ అయిన పాట్ కమిన్స్ సైతం మూడు ప్రత్యేక ప్రణాళికలతో బరిలోకి దిగి కూడా వైభవ్‌ను కట్టడి చేయలేకపోయానంటూ చేతులెత్తేయడం ఈ కుర్రాడి సత్తాకు నిదర్శనం. ఆ మ్యాచ్‌లో క్యాచ్ అవుట్ కాకుండా ఒక్క బౌండరీ కొట్టి ఉంటే, క్రిస్ గేల్ పేరిట ఉన్న మరికొన్ని రికార్డులు కరిగిపోయేవి. ఇప్పటికే ఒకే సీజన్‌లో 65 సిక్సర్లు బాది, గేల్ నెలకొల్పిన 59 సిక్సర్ల రికార్డును ఈ చిచ్చరపిడుగు ఎప్పుడో బద్దలు కొట్టాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కనీసం అడుగు పెట్టకుండానే, ఐపీఎల్ వేదికగా ప్రపంచంలోని అగ్రశ్రేణి బౌలర్లను వణికిస్తున్న వైభవ్ సూర్యవంశీని తక్షణమే భారత జట్టులోకి తీసుకోవాలంటూ సోషల్ మీడియాలో అభిమానులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ తరుణంలో టీం ఇండియా మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఒక సంచలన విషయాన్ని బయటపెట్టాడు. రాబోయే జులై నెలలో ఇంగ్లాండ్ వేదికగా జరిగే టీ20 సిరీస్ ద్వారా వైభవ్ సూర్యవంశీ భారత జట్టులోకి అరంగేట్రం చేయడం ఖాయమని గవాస్కర్ స్పష్టం చేశాడు.



అప్పటివరకు ఈ అద్భుతమైన ఆటగాడిని ప్రత్యర్థి జట్లకు దొరకకుండా బీసీసీఐ ఒక రహస్య ఆయుధంగా దాచిపెడుతోందని గవాస్కర్ పేర్కొనడం గమనార్హం. ప్రస్తుతం టీ20 క్రికెట్‌లో టీం ఇండియా ఎంతో బలంగా ఉంది. ఇలాంటి తరుణంలో వైభవ్ సూర్యవంశీ లాంటి విధ్వంసకర బ్యాటర్ కూడా జట్టులోకి వస్తే ఇక భారత జట్టును ఆపడం ఎవరితరమూ కాదని మాజీలు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. ఇంగ్లాండ్ జట్టును వారి సొంత గడ్డపైనే మట్టికరిపించేందుకు బీసీసీఐ ఈ వ్యూహాన్ని సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. భారత జట్టు జూలై మాసంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. జులై 1వ తేదీ నుంచి జులై 11వ తేదీ వరకు ఇరు జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల భారీ టీ20 సిరీస్ జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక సిరీస్ ద్వారానే వైభవ్ బ్లూ జెర్సీలో మైదానంలోకి అడుగుపెట్టబోతున్నాడనే వార్త అభిమానుల్లో ఎనలేని ఉత్సాహాన్ని నింపుతోంది.

## సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్న పంత్



లక్నో సూపర్ జెయింట్స్ సంచలన ప్రకటన చేసింది. తమ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్ సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు ప్రకటించింది. ఐపీఎల్ 2026 సీజన్ పూర్తికాక ముందే ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఈ సీజన్‌లో లక్నో జట్టు పంత్ నాయకత్వంలో ఆడిన 14 మ్యాచ్‌లలో కేవలం నాలుగింటిలో మాత్రమే విజయం సాధించి పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానానికి పడిపోయింది. ఈ నేపథ్యంలో కెప్టెన్సీ బాధ్యతల నుంచి తనను తప్పించాల్సిందిగా పంత్ చేసిన అభ్యర్థనను ఫ్రాంచైజీ అంగీకరిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది.లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్ పూర్తిగా ముగియకముందే.. లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్సీ నుంచి వైదొలిగాడు. ఈ విషయాన్ని ఆ ఫ్రాంఛైజీ అధికారికంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఐపీఎల్ 2026లో పంత్ సారథ్యంలోని లక్నో సూపర్ జెయింట్స్ దారుణ ప్రదర్శన చేసింది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగు మ్యాచ్‌లో గెలిచి పాయింట్ల పట్టికలో అట్టడుగున పడిపోయింది. ఈ నేపథ్యంలో పంత్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు."లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించాలని రిషభ్ పంత్ చేసిన అభ్యర్థనను ఫ్రాంఛైజీ అంగీకరించింది. ఈ మార్పు తక్షణమే అమల్లోకి వస్తుంది. ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అంత ఈజీ కాదు. కెప్టెన్‌గా రిషభ్ పంత్ ఇప్పటివరకు ఫ్రాంఛైజీకి గొప్పగా సేవలందించాడు" అని లక్నో సూపర్ జెయింట్స్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. వచ్చే సీజన్‌కు ముందు టీమ్‌ను పునర్నిర్మించడంపై తాము ఫోకస్ పెట్టినట్లు వెల్లడించింది.కాగా ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున కెరీర్ ఆరంభించిన రిషభ్ ఫంత్.. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు అనూహ్యంగా ఆ జట్టును వీడాడు. దీంతో ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి వచ్చేశాడు. ఇతర జట్లతో పోటీ పడి మరి లక్నో సూపర్ జెయింట్స్.. రికార్డు ధర రూ.27 కోట్లు వెచ్చించి.. పంత్‌ను దక్కించుకుంది. వెంటనే కెప్టెన్‌ను చేసింది. అయితే కెప్టెన్‌గా, ఆటగాడిగా పంత్ పూర్తిగా విఫలమయ్యాడు.లక్నో సూపర్ జెయింట్స్ రిషభ్ పంత్ సారథ్యంలో గత సీజన్‌లోనూ ప్లే ఆఫ్స్ చేరకుండానే నిష్క్రమించింది. ఈ సీజన్‌లో అయితే ఇంకా దారుణ ప్రదర్శన చేసింది. పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. మొత్తంగా పత్ సారథ్యంలో లక్నో.. రెండు సీజన్లలో కలిపి కేవలం 10 మ్యాచ్‌లలో మాత్రమే గెలిచింది. మరోవైపు బ్యాటర్‌గా కూడా పంత్ విఫలమయ్యాడు. ఐపీఎల్ 2025లో మొత్తం 14 మ్యాచ్‌ల్లో కేవలం 269 పరుగులు చేసిన అతడు.. ఈ ఏడాది 312 పరుగులు సాధించాడు. దీంతో విమర్శలపాలయ్యాడు.

## బీసీసీఐ రూల్స్‌ను మరింత కఠినతరం



ఐపీఎల్ 2026 ఫైనల్‌కి ముందు బీసీసీఐ రూల్స్‌ను మరింత కఠినతరం చేసింది. బీసీసీఐ తీసు కున్న నిర్ణయంతో ఆటగా ళ్లు షాక్‌కు గురయ్యారు. బీసీసీఐ యాంటి కరెప్షన్ విభాగం తాజాగా తమ దృష్టికి వచ్చిన కొన్ని కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇకపై మ్యాచ్ సమయంలో ప్లేయర్లు కానీ, సపోర్ట్ స్టాఫ్ కానీ తమ స్మార్ట్ గాగూల్స్‌ని సెక్యూరిటీలో అప్పగించాలని.. వాటిని వాడటం నిషేధం అంటూ బీసీసీఐ అన్ని ఫ్రాంఛైజీలకు తెలిపింది. ఇంకో రెండు రోజుల్లో ఐపీఎల్ 2026 ఫైనల్ జరగనుంది. మే 29 అంటే ఈ రోజు క్వాలిఫయర్ 2 మ్యాచ్‌తో ఫైనల్ రేసులో నిలుచునే జట్టు ఖరారు కానుంది. అయితే, ఈ సీజన్ ముగింపునకు వచ్చిన తర్వాత బీసీసీఐ తీసుకున్న ఓ కీలక నిర్ణయం అందరికీ పెద్ద షాక్ ఇచ్చింది. ఆటగాళ్లకు ఇదో బిగ్ వార్నింగ్ అనే చెప్పొచ్చు. ఈ నిర్ణయంతో బీసీసీఐ ఆటగాళ్లపై ఎంత పెద్ద నిఘా పెట్టిందో కూడా అర్థమవుతోంది. ఐపీఎల్ 2026 ముగింపు దశలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఆటగాళ్లు, మ్యాచ్ అధికారుల కోసం కొత్త నిబంధన అమల్లోకి తీసుకొచ్చింది. బీసీసీఐ నిఘా వ్యవస్థ యాంటీ కరప్షన్ యూనిట్ తాజాగా స్మర్ట్ సన్ గ్లాసెస్ వినియోగింపై నిషేధం విధించింది. బీసీసీఐ అన్ని ఫ్రాంఛైజీలకు పంపిన సర్క్యులర్‌లో కొన్ని కంపెనీలు ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్‌కు స్మార్ట్ గాగుల్స్‌ను మార్కెట్ చేస్తున్నాయని గుర్తించినట్లు తెలిపింది. అయితే, ఈ స్మార్ట్ గ్లాసెస్‌పై నిషేధం ఎందుకు విధించారంటే.. ఈ స్మార్ట్ గ్లాసెస్‌లో లైవ్ స్ట్రీమింగ్, మెసెజ్‌లు పంపడం-రిసీవ్ చేసుకోవం.. ఆడియో - వీడియో కాల్స్ వంటి అధునాతన కమ్యూనికేషన్ ఫీచర్లు ఉన్నాయని బీసీసీఐ పేర్కొంది. మొబైల్ డేటా లేదా వైఫై ద్వారా పనిచేసే ఈ డివైజ్‌లను కమ్యూనికేషన్ డివైజ్‌లను కమ్యూనికేషన్ డివైజ్, ఆడియో - వీడియో డివైజ్ కింద పరిగణిస్తున్నట్లు బీసీసీఐ తెలిపింది. ఈ కారణంతోనే ఈ స్మార్ట్ గాగూల్స్‌ను బీసీసీఐ పూర్తిగా నిషేధించింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609